


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 19 అక్టోబర్ 2025 17 పేజీలు


# నల్లబారిన తెల్ల బంగారం





2లో

- తెగుళ్ల బారిన పత్తి చేలు
- తెరవని సీసీఐ కేంద్రాలు
- ధర నిర్ణయంలో దళారులదే రాజ్యం
- నష్టపోతున్న పత్తి రైతులు

సూర్య కోనరావుపేట

జిల్లాలో సాధారణంగా ఎకరాకు 8 నుంచి 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చేది. పెరిగిన సాగు ఖర్చుల దృష్ట్యా ఈ సంవత్సరం ఒక ఎకరాకు రూ.50వేల నుంచి 60 వేలు ఖర్చు అవుతుంది. దిగుబడి 6 క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు మీద పడే ప్రమాదం ముంచుకొచ్చిందని బాదుకుంటున్నారు. కౌలురైతుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. పంట పెట్టుబడే వచ్చే పరిస్థితి లేదు కౌలు ఎట్లా ఇయ్యాలే అని కౌలు రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

# బీసీ జేఏసీ బంద్ ప్రశాంతం



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వనందుకు గాను బీసీ సంఘాల తెలంగాణ బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా జరిగింది. ఈ బంద్ లో అన్ని రాజకీయపార్టీలతో పాటు కుల సంఘాలు పాల్గొన్నాయి. ఉదయం నుండి బస్ స్టేషన్ల నుండి బస్సులు బయటికి వెళ్లకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం కొనసాగించారు. అలాగే పలుచోట్ల రాస్తారోకోల నిర్వహించారు. జిల్లాలో వాణిజ్య సంస్థలు,కళాశాలలు,పాఠశాలలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నాయి.









## దుకాణాలు చిన్నవే..ప్రమాదాలు పెద్దవి

- ఎక్కడ పడితే అక్కడే టపాకాయల దుకాణాలు..
- ఆ ఒక్కడికే నిబంధనలు.. - రోడ్ల పై అమ్మకాలు..
- నిబంధనలు పాటించని వ్యాపారులు

8లో

సూర్య మెట్‌పల్లి



## కత్తులతో వీరంగం ...

- యువకుల రిమాండ్ - కత్తులు, కారు స్వాధీనం
- చాకచక్యంగా ఛేదించిన పోలీసులు

2లో

సూర్య సుల్తానాబాద్



# నల్లబారిన తెల్ల బంగారం

**సూర్య కోనరావుపేట**

దీనికి తోడు గ్రామాల్లో కూలీలకొరత పత్తి రైతులను వేధిస్తోంది. కూలీలకు రోజుకురూ.500 కూలీ తో పాటు ఆటో కిరాయి రూ.100చెల్లిస్తే తప్ప కూలీలు దొరకని పరిస్థితి నెలకొంది. వర్షాలకు తడిసిన పత్తిని కూలీ రోజుకు 30 కిలోలకు మించి తీయడం లేదని రైతు ఆవేదన చెందుతున్నారు. గత యేడుతో పోలిస్తే ఈ యేడు పత్తి రైతులకు కాలం కలిసిరావడం లేదు. వాతావరణ పరిస్థితులకు తోడు పెరుగుతున్న సాగు ఖర్చులు, కూలీల సమస్యలు వెంటాడు తున్నాయి. వ్యాపారుల కుమ్మక్కవడంతో పత్తి రైతుపై ఏటా దెబ్బ మీద దెబ్బ పడుతూనే ఉంది. ఈ యేడు అదే పరిస్థితి నెలకొంది. పత్తి రైతును నష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. అతి వర్షాల వల్ల పత్తి చేన్లు తెగుళ్ల బారికి గురై చనిపో యాయి. ఉన్న చేలు ఎర్రబారాయి. చెట్ల మీదే కాయాలన్నీ కుల్లి పోతున్నాయి. పత్తి తడిసి ముద్దయి తెల్ల బంగారం నల్లబారుతోంది .ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదంటున్నారు. విపత్తులు పంట దిగుబడిపై దెబ్బకొడితే వ్యాపారులు ధర తగ్గించి ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారని ఆవేదన చెందు తున్నారు.వచ్చిన పంట అమ్ముకునేందుకు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి దాపురించింది. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అనే చందనమైందని ఆవేదన చెందుతు న్నారు.

క్వింటాల్ పత్తికి రూ.7,710 నుంచి రూ.8,110 మద్దతు ధర ప్రకటించినప్పటికీ ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో గ్రామాల్లో వ్యాపారాలు రూ.550ల నుంచి 6,100 మించి కొనుగోలు చేయని పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి కొనుగోలు, తూకాల్లో దళారులదే ఇష్టా రాజ్యమైంది. రైతు పండించిన పత్తికి దళారులే ధర నిర్ణయిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పోలిస్తే రూ.1450లు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. క్వింటాలకు 2 నుంచి 5 కిలోలు మొగ్గ జోకుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ యేడు కోనరావుపేట మండలంలో సుమారు 30 వేల ఎకరాలు పత్తి సాగు చేశారు.

# కత్తులతో వీరంగం .. యువకుల రిమాండ్

**- చాకచక్యంగా ఛేదించిన పోలీసులు**
**- కత్తులు, కారు స్వాధీనం**

**సూర్య సుల్తానాబాద్**




సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లిలో నయీమ్ పాషా చికెన్ సెంటర్ నిర్వాహకులపై కత్తులతో దాడి చేసి సంచలనం సృష్టించిన ఐదుగురు నిందితులను పోలీసులు కొన్ని గంటల్లోనే అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం గోదావరిఖని ప్రాంతానికి చెందిన గొల్ల మహేష్ (37), పెద్దపల్లి శాంతినగర్ కు చెందిన మబ్బు ప్రవీణ్ ( 38 )లు గతంలో గర్రెపల్లి లోని నయీమ్ పాషా చికెన్ సెంటర్ వద్ద చికెను కొనుగోలు చేసేవారని గతంలో కొనుగోలు చేసిన సందర్భంలో నయీమ్ పాషా చికెన్ కొద్దిగా ఆల స్యంగా ఇవ్వడంతో గొడవకు దిగారని షాపులో ఒక్కడినే ఉండడంతో ఆలస్యంగా ఇచ్చారని యజమాని చెప్పినా దానిని మనసులో పెట్టుకొని నయం పాషా ను ఎప్పటికైనా చంపుతామని బెదిరించి వెళ్లిపోయారని తెలిపారు. అనంతరం పథకం ప్రకారం తమ స్నేహితులు జమ్మికుంటకు చెందిన ఆకుల శంకర్ వర్మ( 30 ) , గోదావరిఖని కి చెందిన బలి మహేందర్( 36 ) కోత్తూరు సంపత్ కుమార్ (42 ) లు ఐదుగురు కలసి నయీమ్ పాషను చంపాలని తమ కారులో గురువారం సుల్తానాబాద్ మండలం లోని గొల్లపల్లి లో మద్యం సేవించి నయీమ్ పాషను అంతమొందించేందుకు సాయంత్రం 7 గంటల సమయంలో గర్రెపల్లిలోని నయీమ్ చికెన్ సెంటర్ వద్దకు చేరుకొని నయీమా చంపాలని పథకంలో భాగంగా చికెన్ సెంటర్ లోకి వెళ్లి చికెన్ కావాలని అడిగి గొడవకు దిగారు. చికెన్ సెంటర్లో నయీమ్ తమ్ముడు రషీద్ లు ఉండగా ఇద్దరిపై గొడవకు దిగారని గొడవ దిగిన ఐదుగురు ఒకేసారి చేతులతో పిడి గుద్దులు గుద్దుతూ చికెన్ కొట్టే కత్తులను తీసుకొని నయీమ్, అతని తమ్ముడు రషీద్ లపై దాడికి పాల్పడ్డారని సంఘటన గమనించిన చుట్టుపక్కల వారు రావడంతో తమ కారులో గోదావరిఖనికి పారిపోయారని తెలిపారు. హైదరాబాద్ కు వెళ్లి తల దాచుకుందామని వెళుతున్న క్రమంలో శుక్రవారం సుల్తానాబాద్ పోలీసులు మండలంలోని కాట్నపల్లి సమీపాన పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నిందితులు వాడిన కారును గమనించిన పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకొని హత్యకు ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు,. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఐదుగురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# బిసి బంద్ సంపూర్ణం



**- అఖిలపక్షాల నాయకుల నిరసన**

**సూర్య, హుజురాబాద్**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనల విష యంలో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ బిసి జేఏసి ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శనివారం హుజురాబాద్ లో సంపూర్ణంగా జరిగింది. బిసి బంద్ ను పురస్కరించుకొని శనివారం తెల్లవారు జామునే అఖిలపక్ష నాయకులు హుజురాబాద్ బస్ డిపో గేటు వద్ద బస్సులు బయటికి రాకుం డా ధర్నా నిర్వహించారు. బస్సులను బయటికి పంపరాదని వారు డిమాండ్ చేశారు. పట్ట ణంలో మోటార్ సైకిళ్ల పై బిసి సంఘాల నాయకులు, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అన్ని వీధులు తిరుగుతూ దుకాణాలను బందు చేయించారు. బిసిల ఐక్యత వర్ధిల్లాలి, 42 శాతం రిజర్వేషన్ల ను సాధిస్తామంటూ నినాదాలు చేశారు. పట్టణంలో వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్లు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించగా ప్రభుత్వ కార్యాలయాలు నామ మాత్రంగా నడిచాయి. ప్రభుత్వ పాఠశాలలు సైతం బందుకు సహకరించాయి. బంద్ సంద ర్భంగా టిజేఎస్, సిపిఐ, సిపిఎం నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద రిజర్వేషన్లకు మద్దతుగా నినాదాలు చేశారు. బస్సులు రాక పోవడంతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మానుష్యంగా మారింది. బస్ డిపోలో బస్సులన్ని నిలిచిపోయాయి. ఆర్టీసి కార్మికులంతా డిపోలోనే ఉండిపోయారు. బందు సంపూర్ణంగా జరగడంతో హుజురాబాద్ పట్టణం లోని వీధులన్ని నిర్మానుష్యంగా మారాయి. బందు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఎస్ఐ లు యూనస్ అలీ, రాధాకృష్ణ లతో పాటు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బస్టాండ్, బస్ డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.





## పంపిణికి సిద్ధంగా ఎస్ఏ - 1 పరీక్ష పత్రాలు

**సూర్య,హుజురాబాద్**

2025 - 26 విద్యా సంవత్సరానికి గాను ఈనెల 24 తేది నుండి 31 వరకు జరిగే ఎస్ఏ - 1(అర్థ వార్షిక పరీక్షలు) పరీక్ష పత్రాలు శనివారం హుజురాబాద్ ఎంఆర్సి కార్యాలయంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు పంపిణికి సిద్ధంగా ఉన్నాయి. ఈనెల 24 నుండి 31వ తేది వరకు పరీక్షలు జరుగుతుండడంతో జిల్లా విద్యాశాఖ అన్ని ప్రాంతాలకు పరీక్ష పత్రాలను పంపించడానికి తగిన ఏర్పాట్లను చేసింది. దీంతో హుజురాబాద్ సబ్ డివిజన్ లోని అన్ని మండలాలకు పరీక్ష పత్రాలను సరఫరా చేయడానికి గాను శనివారం హుజురాబాద్ ఎంఆర్సి కేంద్రానికి జిల్లా కేంద్రం నుండి పరీక్ష పత్రాలు చేరుకున్నాయి. వీటిని ఎంఈఓ శ్రీనివాస్ ఎమ్మార్సీ గదిలో భద్రపరిచారు. కాగా సిఆర్పిలు రాజిరెడ్డి, రవిబాబు, అమరేందర్, సుధా మన్, మధు లు వాటిని పాఠశాలలకు అనుగుణంగా విభజించారు. ఇతర మండలాలకు వెళ్లే వాటిని సైతం విభజించి పెట్టారు. శనివారం నుండే పాఠశాల వారీగా ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించి పరీక్ష పత్రాలను పంపించే ఏర్పాట్లు చేశారు.

## మల్యాల పోలీస్ స్టేషన్‌ను
## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**- విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**సూర్య మల్యాల**




పోలీస్ స్టేషన్లో పెండింగ్ ఉన్న కేసులు అన్ని పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు బుధవారం మల్యాల పోలీస్ స్టేషన్ లో ఆకస్మికగా తనిఖీలు చేసారు ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి సూచించారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచిం చారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, ఎస్.ఐ నరేష్, సిబ్బంది ఉన్నారు.

## టపాసులు కాల్చడంలో జాగ్రత్తలు పాటించాలి..

**- సంతోషం కారదు.. విషాదం..**
**- ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ సుధాకర్...**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఈ ఎం ఆర్ ఐ స్టేట్ హెడ్ సుధాకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టపాసులు పేల్చే సమయంలో ఆ జాగ్రత్తగా వ్యవహరిస్తూ చాలామంది ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. పిల్లలు బాంబులు పేల్చే సమయంలో పెద్దలు తప్పకుండా వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు. తప్పకుండా వదు లుగా ఉండే దుస్తులు ధరించాలని అన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని, కళ్ళజోడు, మాస్క్ ధరించి బాంబులు కాల్చాలని తెలిపారు. అదేవిధంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రతి ఏటా ప్రమాదాల బారిన పడే వారి సంఖ్య 300కు పై గానే ఉంటుందని వివరించారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అత్యవసర సమయాల్లో 108 సేవలను వినియోగించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని వివరించారు.

## ఘనంగా అరుణోదయ వైభవం వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో శనివారం రోజు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల సీనియర్ విద్యార్థిని,విద్యార్థులు జూనియర్ విద్యార్థిని,విద్యార్థులకు స్వాగత వేడుకలు అరుణోదయ వైభవం-2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాస్మా అధ్యక్షులు MAభారీ మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వాలని తెలియజేశారు.విద్యార్థులు టెక్నాలజీని వాడుకొని ప్రస్తుత సమాజంలో పోటీతత్వం నేర్చుకొని ఉద్యోగాలు సాధించాలని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాస్మా అధ్యక్షులు కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ,లిటిల్ జీనియస్ కరస్పాండెంట్,ట్రస్మా జనరల్ సెక్రెటరీ బండి మహదేవ్,మాస్ట్రో విద్యా సంస్థల చైర్మన్ ఆకుల రాజేష్,శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్,ప్రిన్సిపాల్ నవీన్ కుమార్,కళాశాల డైరెక్టర్లు కోడెల రాజేంద్రప్రసాద్,కొత్త రాజు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 19 అక్టోబర్ 2025


# కేంద్రం బీసీ రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ బంద్‌కు మద్దతుగా ధర్నా**

**సూర్య, వేములవాడ**

బీసీ సంఘాల జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం వేములవాడలో కొనసాగుతున్న బంద్ ను బైక్ వెళ్ళి స్వయంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసి 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించాం అన్నారు. బీసీ బిల్లు అమలుపై ఆర్డినెస్ జారీ చేయవలసిందిగా గవర్నర్ కు పంపడం జరిగిందని తెలిపారు. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోరిన కూడా



ఇవ్వలేదని, రాష్ట్రంలోని బిజెపి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బాధ్యత వహించి నరేంద్ర మోడీని ఒప్పించి ప్రధాని మోడీ అపాయింట్మెంట్ తీసుకొని 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారని, ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేక పోతున్నారని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు బీసీ బిడ్డల నోటీసి వచ్చిన బుక్క తీసివేయవద్దని, డిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల వారికి బి ఆర్ ఎస్ నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేక పోయారని నిలదీశారు. బీజేపీకి బిఆర్ఎస్ వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడలేక పోతున్నారని, కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయడానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కోర్టులపై పూర్తి నమ్మకం ఉందని, కోర్టు ఎక్కడా కూడా తాము చేసిన చట్టాన్ని తప్పుపట్టలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఏకమై జేఏసీగా ఏర్పడి ప్రజల మనోభావాలు ప్రతిబింబించే విధంగా బందు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# రసమయి ఇంటిపై కాంగ్రెస్ నాయకుల దాడి సరికాదు

**- జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**- ప్రజాపాలనలో కాంగ్రెస్ గుండాలను పెంచిపోషిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**- మాజీ ఎమ్మెల్యేకు నియోజకవర్గములో వస్తున్న ప్రజాదరణ ఓర్వలేకనే దాడులు, బెదిరింపులు**

**సూర్య, ఇల్లంతకుంట**

మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి పదేళ్లు ఎమ్మెల్యేగా ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలో ప్రజల నాయకుడిగా ఉంటున్న రసమయి బాల కిషన్ఇంటిపై కాంగ్రెస్ బందిపోట్లు దాడులు చేసి పైశాచికానందం పొందుతున్నారని, కాంగ్రెస్ నాయకులకు దమ్ము,ధైర్యం ఉంటే మీ ఎమ్మెల్యే గారిని ఫస్ట్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడమని చెప్పండని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సిద్ధం వేణు మాట్లాడుతూ చేతకాని దద్దమ్మల లెక్క కాంగ్రెస్ గుండాలు రసమయి బాలకిషన్ ఇంటిపై దాడులు చేయడం మానుకోవాలని, మా బీఆర్ఎస్ సైన్యంతో కలిసి దాడులు చేయాలనుకుంటే కాంగ్రెస్ నాయకులు ఊర్లు వదిలి పరుగెత్తాల్సి వస్తుందన్నారు. మానకొండూర్ నియోజకవర్గములో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని గ్రహించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సారధ్యంలోనే కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఇంటిపై, బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు దాడులకు తెగబడటం కాదు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, కాంగ్రెస్ నాయకులకు ప్రజల్లోకి వెళ్లే ముఖం లేకనే నిత్యం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై ఎదో ఒకటి కథ అల్లుతూ పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని నక్కజిత్తుల వేషాలు వేసిన ప్రజల్లో రసమయి బాలకిషన్ కు పెరుగుతున్న ఇమేజ్ ని డ్యామేజ్ చేయలేరన్నారు. తెలంగాణ ఉద్యమంలో సీమాంధ్ర నాయకులను తన పాటతో దడపుట్టించిన నాయ కుడని,నిత్యం ప్రజల్లో మెదిలే నాయకుడు రసమయి బాలకిషన్ మాత్రమేనన్నారు.



## వరి కోతల పట్ల హార్వెస్టర్ యాజమాన్యం వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి

**- మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు**

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో వరి కోత యంత్రాల యజమానులతో సమావేశం శనివారం రోజున చందుర్తి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దుర్గ రాజు మాట్లాడుతూ హార్వెస్టర్ యజమానులు వరి కోతలు చేసేటప్పుడు తప్పనిసరిగా వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తరువాత మాత్రమే కోయాలని కోత మిషన్ ఉపయోగించేటప్పుడు బ్లోయర్ ఆన్ లో ఉండాలని. కోత మిషన్ యొక్క ఆర్‌పియం 19-20 పైన ఉండాలి గేర్ స్లాట్ ఎ2 నుండి బి1లో పెట్టి కోత కొనసాగించాలని ఇలాంటి సూచనలు పాటించడం ద్వారా తాలు గడ్డి మట్టి పెడ్డలు రాకుండా చూసుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భూపతి, ఎయంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఎపియం పవన్, పాక్స్ సనుగుల సెక్రటరీ శ్రీ వర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాడుదాం

**- గంభీరావుపేటలో తెలంగాణ బీసీ బంద్ విజయవంతం**

**- 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు నిరసనగా బీసీ జేఏసీ పిలుపు**

**- అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల మద్దతు**

**సూర్య, గంభీరావుపేట**


స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటుపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ బంద్ గంభీరావుపేటలో ప్రశాంతంగా ముగిసింది.. విద్యా, వ్యాపార, దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. మెడికల్ షాపులు మినహా అన్ని దుకాణాలు మూసివేశారు. ఈ బీసీ బంద్‌లో బీసీ సంఘంతో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, టిడిపి,ఇండియా ప్రజాబంధు బిఎల్‌టియు ఎమ్మార్పీఎస్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు,మాజీ జెడ్పీటిసి మల్లుగారి నర్సయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకట యాదవ్, ఇండియా ప్రజాబంధు పార్టీ అధ్యక్షుడు దోసల చంద్రం మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్, బిజెపి మండలాధ్యక్షుడు కోడె రమేష్, టిడిపి మండల అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, బిఎల్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్ర కోలా ఆంజనేయులు, నాయకులు దేవేందర్ రాజవిర్ శివయ్య శివంది దేవేందర్ కోటలింగం ప్రభాకర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## పెండింగ్ పనులను త్వరతిగతిన పూర్తి చేయాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్లు, పలు పనుల తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్నాఆ రోడ్లు,ఇప్పటికి ప్రారంభించని పనులు, సిఆర్ఆర్,ఎంఆర్ఆర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈలు సుదర్శన్ రెడ్డి,లక్ష్మణ్ రావు, డిఈలు పనవన కుమారి, సత్యనారాయణవిష్ణు వర్ధన్, ఏఈలు తదితరులు ఉన్నారు.

## గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు

**- ఉన్నత చదువులు అభ్యసించి ఉన్న తమైన స్థానాలకు ఎదగాలి**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సూర్య, వీర్నపల్లి**




వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామం సీతారాం నాయక్ తండ ధూమ నాయక్ భూక్య నార్కోటిక్స్ ఎస్పీ భూక్యా రాంరెడ్డి నాయక్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కళాకారులు రచయితలచే విద్యార్థులకు తల్లిదండ్రులకు గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గంజాయి,గుట్కా,సిగరేట్‌కు యువత బానిస కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్నారు. కొందరు విద్యార్థి దశలో వ్యసనాలకు బానిస అవుతున్నారని,అలాంటి వారిని తల్లిదండ్రులు గుర్తించి మాన్పించాలన్నారు. వారు పద్ధతి మార్చుకోకుంటే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ ఎస్పీ భూక్యా రాంరెడ్డి నాయక్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, వీర్నపల్లి ఎస్సై వేముల లక్ష్మణ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ డైరెక్టర్ గుండెపోటుతో మృతి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన ప్యాక్స్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు గజ్జెల ఆనందం (42) వేకువజామున గుండెపోటుతో మృతి చెందారు. రాత్రి ఛాతీలో నొప్పి రావడంతో కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య సుజాత, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## కంపు కొడుతోంది...!

**- రహదారి పక్కనే పేరుకుపోయిన చెత్త**

**- కుక్కలు, పందులు, కోతుల స్వైర విహారం**

**- పట్టింపు లేని అధికారులు**

**సూర్య, గంభీరావుపేట**

మండల కేంద్రం నుండి నర్మాలకు వెళ్లే ప్రధాన రహదారి గుండా వెంకటాద్రి చెరువు సమీపాన చెత్తాచెదారం ఇతర వ్యర్థాలు పారబోస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. అటుగా వెళ్లే ప్రయాణికులు ముక్కు మూసుకొని పోవాల్సి వస్తోందని వాపోతున్నారు. పేరుకుపోయిన చెత్తలో కోతులు కుక్కలు పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులు స్పందించి పేరుకుపోయిన చెత్తను తొలగించి, అక్కడ చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# 42 శాతం రిజర్వేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- అసెంబ్లీలో అన్ని పార్టీలు ఆమోదం తెలిపాయి**

**- బిసి బందుకు సంపూర్ణ మద్దతు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, దీనికి అసెంబ్లీలో అన్ని పార్టీలు ఆమోదం తెలిపాయనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గవర్నర్ వద్ద రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు చర్యలు చేపట్టింది.రాష్ట్రములో కుల గణనతో పాటు రాజకీయ విద్య సామాజిక ఆర్థిక అంశాల పై గణన చేపట్టిన రాష్ట్రం తెలంగాణ. దేశంలోనే మొదటి సారి లక్ష మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులుతో 1 కోటి 20 లక్షల ఇండ్లలో సర్వే చేపట్టి సమాచారం సేకరణ చేయటం దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. తమిళ నాడు తరహా 9వ షెడ్యూల్ లో చేర్చి,బీసీ రిజర్వేషన్ అమలుకు విస్తృతంగా కమిటీలు వేయటం జరిగింది. ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ పై రాష్ట్రపతి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదనీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టిందని తానుకూడా పాల్గొన్నానని అన్నారు. దేశంలోనీ మెజారిటీ పార్టీలు జంతర్ మంతర్ వద్ద మద్దతు ప్రకటించాయి.రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్‌తో నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో గత స్తానిక సంస్థల ఎన్నికల్లో 70 నుండి 75 శాతం బలహీన వర్గాలకు టికెట్లు ఇవ్వడం జరిగింది. కోర్టు తీర్పును గౌరవిస్తూ బి ఫాం లు ఇచ్చే అవకాశం వస్తే 42 శాతం టికెట్లను బీసీ లకు ఇచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో బీసీ ఐకాస చేపట్టిన బీసీ బంధుకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు తెలిపింది అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గంలో బీసీ లకు న్యాయం జరిగేలా 42 శాతం రిజర్వేషన్ కు తన పూర్తి సహకారం ఉంటుంది అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం, బాల ముకుందం, అడువల లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, నక్కల రవీందర్ రెడ్డి, అంజన్న, రాజేశ్వరరెడ్డి శ్రీనివాస్, మల్లారెడ్డి, తొలిప్రేమ శ్రీనివాస్, మల్లన్న, బోనగిరి నారాయణ, గోడిసెల గంగాధర్, మహేశ్వర్ రావు, జుంబర్తి రాజ్ కుమార్, యం ఏ ఆరిఫ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల బకాయిలు ఇప్పించేందుకు కృషి

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు ఇప్పించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. రేవా జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సభ్యులు జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డినీ కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. 2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రేవా జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐల్నేని నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎన్నం రాంరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐల్నేని నరేందర్ రావు,ఎన్నం రాంరెడ్డిలు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. పెన్షన్ బకాయిలు రాక ఇప్పటివరకు రాష్ట్రంలో 16 మంది పెన్షనర్లు చనిపోయారని, చాలామంది అనారోగ్యంతో హాస్పిటల్లో డబ్బులు కట్టలేని దీనావస్థలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మామిడాల లక్ష్మీనారాయణ,రేవా నాయకులు జున్న దుబ్బయ్య, పైడిపల్లి సత్యనారాయణ రావు,మోర గోవర్ధన్, మదన్మోహన్రావు,దొడ్డ సత్యనారాయణ,బుర్ర గంగాధర్,ఎర్రోజుల చంద్రమౌళి, చంద్రయ్య, వివేక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో బందు విజయవంతం

**- ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీ**

**- రాజకీయాలకతీతంగా పాల్గొన్న నాయకులు**

**సూర్య ధర్మపురి**




బీసీ రిజర్వేషన్ల అమలుకై రాజకీయాలకతీతంగా శనివారం చేసిన బందు విజయవంతమైంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకై బీసీ ఐకాస చైర్మన్ ఆర్ కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు తెలంగాణ రాష్ట్ర బంద్ కు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నాయి.విద్యా, వాణిజ్య, వ్యాపార సంస్థలు, సబ్బండ వర్గాలు స్వచ్ఛంధంగా బంద్ పాటించాయి. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జాజాల రమేష్, బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మచలం ఉమామహేశ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు స్తంభం కాడి శ్యాం, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు బోగ రమేష్‌లు బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సబ్బండ వర్గాలతో కలసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బంద్‌తో గల్లి నుండి ఢిల్లీ దాకా సెగ పుడుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో అన్ని కులాలకు రాజకీయ ప్రాతినిత్యం పెరుగుతుందని బిసిలకు జనాభా దామాషా ప్రకారం అధికారంలో వాటా దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్ నేతలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు వేముల రాజేష్, పిల్లి శ్రీనివాస్, సంగి శేఖర్, చిపిరిశెట్టి రాజేష్, సంగ నర్సింహులు,మొగిలి శేఖర్, రాందేని మొగిలి,కుమ్మరి తిరుపతి,స్థంభంకడి మహేష్, ఉప్పల రామక్రిష్ణ, చందోలి శ్రీనివాస్ బిసగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నేడు బీసీ బంద్ విజయవంతం

**సూర్య ఎండపల్లి/ వెల్గటూర్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో బంద్ విజయవంతమయింది. ఆయా పార్టీ శ్రేణులు, సంఘాల నాయకులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార, వాణిజ్య, అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

## కలెక్టర్‌ను కలిసిన ఇంచార్జి డిపిఆర్వో పి. నరేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్లోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారిగా ఇంచార్జి బాధ్యతలు స్వీకరించిన జెడ్పి డిప్యూటి సీఈవో పల్లికొండ నరేష్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. కలెక్టర్ డిపిఆర్వోకు శుభాకాంక్షలు తెలిపారు.

## సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిగా జెడ్పి డిప్యూటీ సిఈవో నరేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిగా జెడ్పి డిప్యూటీ సిఈవో పి.నరేష్ బాధ్యతలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో గల జిల్లా సమాచార పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం రోజున పూర్తి అదనపు బాధ్యతలను జెడ్పి డిప్యూటీ సిఈవో పల్లికొండ నరేష్ స్వీకరించారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో దీపావళి వస్త్రాల పంపిణీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో శనివారం పేద మహిళలు 12 మందికి దీపావళి కానుకలుగా నూతన వస్త్రాలు, దుప్పట్లు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేసి వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాతం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, మానాల కిషన్, సింగం గంగాధర్, గంగము జలజ తదితరులు పాల్గొన్నారు.

## బొంబాయిలో రూమ్ కోసం కొట్లాట

**- తండ్రి కొడుకులలపై దాడి - తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు**

**సూర్య మెట్‌పల్లి**





మండలంలోని వేంపేట గ్రామంలో తండ్రి కొడుకులపై దాడి కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్ళితే.. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెంపేట్ గ్రామానికి చెందిన పందిరి నడ్పి గంగాధర్, పందిరి విద్యాసాగర్ అనే తండ్రి కొడుకులపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దేశ బోయిన గంగారం, దేశ బోయిన రామకృష్ణ, మహేష్,దాడికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కనుండి ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.అయితే దాడికి పాల్పడిన దేశ బోయిన గంగారం, దేశ బోయిన రామకృష్ణ, మహేష్, బాధితులు పందిరి గంగారం,విద్యాసాగర్ లు బంధువులు కాగా వీరికి బొంబాయిలో ఒక రూమ్ పొత్తులో ఉండేది. ఆ రూమ్ విషయంలో తరచుగా గొడవలు జరిగేవని ఈ క్రమంలో శనివారం ఉదయం గొడవ జరగగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకోగా పందిరి గంగారం, విద్యాసాగర్‌లు తీవ్ర గాయాల పాలయ్యారు. కాగా ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## ఎస్ జి ఎఫ్ క్రికెట్ క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైన జూనియర్ కళాశాల విద్యార్థి

**సూర్య కొడిమ్యాల**



ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ అండర్-17,జగిత్యాల జిల్లా మినీ స్టేడియంలోని నిర్వహించిన పోటీలో జిల్లా స్థాయికి ఎంపికైన కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కోలా శ్రీహర్ష క్రికెట్ ఆటలో ఉత్తమ ప్రతిభను కనబరిచీ, సెలెక్ట్ అయిన విద్యార్థిని ప్రిన్సిపాల్ కె.వేణు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జి ఎకనామిక్స్ లెక్చరర్ బండ్ల భాస్కర్, క్లాస్ టీచర్స్ చెలిమల జయపాల్ రెడ్డి, చిట్టె నర్సయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద కాలువ భూముల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**సూర్య-కథలాపూర్**



మండలంలోని పెగ్గర్ల శివారులోని వరద కాలువ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తహశీల్దారు వినోద్ కు వినతి పత్రం అందజేశారు. శనివారం తాజా మాజీ సర్పంచు జవిడి ప్రతాప్ రెడ్డి ఆద్వర్యంలో గ్రామస్తులు వరద కాలువ భూమిని చదును చేసి కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోని కేసులు నమోదు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు ఉన్నారు.

# బంద్ సంపూర్ణం

**- బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలి - కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు**

**- బీసీ బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అదే విధంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల పిలుపుమేరకు కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్తక, వ్యాపార, వాణిజ్య సంస్థలను, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను, కళాశాలలను ప్రభుత్వ కార్యాలయం మూసివేయించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య లు పలువురు నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి జీవో నెంబర్ 9ను 9వ షెడ్యూల్లో పెట్టి బీసీలకు న్యాయం చేయాలని ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కానీ గవర్నర్ వద్ద ఆమోదం పొందకుండా బిజెపి పార్టీ బీసీలకు మోసం చేస్తుందని, ఢిల్లీలో ని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నప్పటికీ ఇద్దరు కేంద్ర మంత్రులు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఓసీలకు, ఎస్సీలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచినప్పటికీ ఏనాడు బీసీలు రోడ్లపైకి రాలేదని, బీసీలకు రిజర్వేషన్ 42 పర్సెంట్ కలిపిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో అమలు చేయగా గందరగోళం సృష్టించడం సరికాదన్నారు. ఇప్పటికైనా బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు 42% స్థానిక సంస్థల్లో కల్పించడానికి బీసీలకు న్యాయపరమైన బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, యువత మండల శాఖ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు , నాయకులు బంగారు రమేష్, మాదాసు సతీష్, బాల శివప్రసాద్,అంబాల రాజేందర్,జిన్న రామచంద్రారెడ్డి, గుడ్ల సంపత్, ఎనగంటి రవి, ఎండి రహీం ఖాన్, జంగిలి రాజేష్, పొదిల కనకేష్, రామచంద్రం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి

**-అంబేద్కర్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల జేఏసీ ఏర్పాటుచేసిన బీసీ బంద్ ను నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు వర్తక వాణిజ్య వ్యాపార సంస్థలను మూయించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి లకు న్యాయం చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, నాయకులు నిదానపురం దేవయ్య, ఆడెపు రాజు, పుప్పాల నాగార్జున రావు, మాదాసి చందు, ఎండి ఇబ్రహీం, గొడుగు మల్లయ్య, చేరాలు, వొడ్నాల శ్రీనివాస్, ఉయ్యాల ఓదెలు, కుంట శ్రీకాంత్ ,తాత సాయి, శనిగరపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాండవుల గుట్టపై అయ్యప్ప పాట చిత్రీకరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్ట పై గల శ్రీ జగత్ మహా మునేశ్వర స్వామి ఆలయంలో, అయ్యప్ప నీ రూపం మాలోపదిలం, అనే పాట చిత్రీకరణ జరిగింది. ఈ పాట ఒక పల్లవి తో పాటు మూడు చరణా లను కొండపైన శ్రీ జగత్ మహా మనేశ్వర స్వామి దేవాలయం పైన చిత్రీకరించారు. చంద్రమౌళి జర్నలిస్ట్ రచించిన ఈ పాట వడ్లకొండ అనిల్ కుమార్ పాడారు. మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు అయిన దంతనపల్లి స్వామి, కన్నె స్వాముల సహాయ సహకారాలతో సింగర్ వడ్లకొండ అనిల్ కుమార్ నటించారు. కెమెరామెన్ శాంతి రాజు తన బృందంతో అయ్యప్ప పాటను చిత్రీకరించారు.

## బీసీ బంద్ విజయవంతం

**- కాంగ్రెస్ వైఖరిపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



8వ కాలనీ రాష్ట్రవ్యాప్తంగా బీసీల బంద్ పిలుపుకు స్పందిస్తూ కాలనీలో విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు మూసివేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఈ బంద్ సందర్భంగా నాయకులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండించారు. నాయకులు మాట్లాడుతూ, బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులే కోర్టులో కేసులు వేసి వాటిని అడ్డుకుంటున్నారు. చట్టబద్ధత లేకుండానే రిజర్వేషన్లు ప్రకటించి స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్లు విడుదల చేయడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, అవసరమైతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బీసీ బంద్‌కు సహకరించిన విద్యా సంస్థల యాజమాన్యాలు, వ్యాపారవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఆకుల శశికుమార్, మేడి సదానందం, మూకిరి రాజు, బుర్ర ముత్యాలు, ముక్కెర మొగిలి, గుడెల్లి రాంచందర్, కటకం సతీష్, ఆకుల కుమార్ గౌడ్, కుమార్ నాయక్, అనిల్ కుమార్, దాసరి బాలరాజు, మంద సాయి ప్రణీత్, అఖిల్ గౌడ్, అంకం కుమార్, ఒరుగంటి శంకర్, చొప్పరి లక్ష్మన్, తమ్మన వేంకుమార్, నిమ్మల రవికుమార్, చెన్నూరి మధులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా పైడితల్లి

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండల వ్యవసాయ అధికారిగా పైడితల్లి బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా కాట్నపల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏడీఏ శ్రీనాథ్ ఆధ్వర్యంలో మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ డీలర్లు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్ రెడ్డి, గట్ల మల్లారెడ్డి, తిరుపతి రావు, రవీందర్ రావు, సిరిపురం రమేష్‌తో పాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## బీసీ బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య ఓదెల**

తెలంగాణ బీసీ జేఏసీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు మండలం కొలనూర్ రైల్వే గేటు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి బి.సిలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి జీవో నంబర్ 9 ను తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి బీ.సీలకు న్యాయం చేయాలని ఎంతో కృషి చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరీ రవి గౌడ్,జంగం కొమురయ్య ,గాజుల శివశంకర్, తుమ్మల బాబు,మధ్యల రామకృష్ణ, ఆసరి ఎర్రయ్య,తోట్ల ఉదయ్, మాటూరి ఎల్లయ్య,తుమ్మల సదయ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నూతన వస్త్ర వేషధారణలో రంగవ ల్లులతో అందంగా అలంకరించి దీపాలు వెలిగించారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి గెలిచిన సంకేతమని, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,పటాకులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

**-మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామ ప్రజల సమస్యలను సమయానుసారం పరిష్కరించడం తమ ధ్యేయమని ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని ముస్త్యాల గ్రామ రజక వాడలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను స్వయంగా పరిష్కరించారు. ఆ ప్రాంతంలోని పబ్లిక్ బోర్ స్టాటర్ పూర్తిగా కాలిపోవడంతో పాటు బోర్ ట్యాప్స్ కూడా విరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తమ దృష్టికి తీసుకురాగానే, వెంటనే స్పందించి కొత్త స్టాటర్ కొనివ్వడం, బోర్ ట్యాప్స్ కొత్తవి తెప్పించి అమర్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు ఎదురైన వెంటనే స్పందించి పరిష్కరించడమే తమ లక్ష్యమని లావణ్య నాగరాజు పేర్కొన్నారు. ప్రజల అండతో గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతం

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామములో బీసీలకు మద్దతుగా 42% రిజర్వేషన్ కల్పించాలని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్న పిలుపుమేరకు పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. 42% రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడంజరిగింది. పోత్కపల్లి ఎస్ఐ రమేష్ ఆందోళన కార్యక్రమాన్ని వీరమింపజేశారు. అనంతరం ఓదెల మండలంలోని అన్ని గ్రామాలలో వాణిజ్య వ్యాపార సంస్థలు,బ్యాంకు లు,పాఠశాలలు,కాలేజీలు బంద్ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండలం అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ జడ్పీటీసీ రెడ్డి శ్రీనివాస్ గౌడ్,చర్లపల్లి సురేష్ గౌడ్,బినవేణి పర్శరాములు,గోవిందుల ఎల్లస్వామి,వేయిగాండ్ల తిరుపతి,గడ్డం అజయ్,జీల రాజు,గట్టు వినయ్ గౌడ్, మారెల్లి రవీందర్, వేణు , బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో
# ఘనంగా కరీంనగర్ ఆర్డీఓ జన్మదిన వేడుకలు

సూర్య కరీంనగర్




కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్ జన్మదిన వేడుకలు శనివారం కరీంనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ నేతృత్వంలో నిర్వహించగా, వివిధ శాఖల ఉద్యోగులు, నాయకులు పాల్గొని ఆర్డీవో మహేశ్వర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "మహేశ్వర్ పరిపాలనలో నిబద్ధత, నిజాయితీకి ప్రతీక. ఆయన నాయకత్వం ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో అనునిత్యం శ్రమిస్తూ, ఉద్యోగ సంఘాలకు వెన్నుముకగా నిలుస్తున్న ఆ అధికారి నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ మాట్లాడుతూ ఆర్డీవో సహకారం, మార్గదర్శనం వల్ల కార్యాలయ వాతావరణం సానుకూలంగా మారింది. ఉద్యోగుల ఉత్సాహం మరింత పెరిగింది" అని పేర్కొన్నారు.తదుపరి ఆర్డీవో కే. మహేశ్వర్ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, "ఉద్యోగులు ప్రజాసేవలో అంకిత భావంతో కొనసాగాలని" ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో, టీజీవో నాయకులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సరస్వతి, సబిత, నరేందర్, సుధాకర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, ఇరుమల్ల శారద, బారి శ్రీనివాస్, రాజేశ్వరరావు, జగన్ గౌడ్, గిరిధర్ రావు, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## రేకొండలో ఉచిత వైద్య శిబిరం
**- 238 మందికి బిపి, షుగర్, కంటి, ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు**

సూర్య చిగురుమామిడి



చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామంలో సురక్ష హాస్పిటల్ హుస్నాబాద్, శ్రీనివాస విజన్ సెంటర్ చిగురుమామిడి మరియు శరత్ మాక్సివిజన్ హాస్పిటల్ కరీంనగర్ గార్ల సంయుక్త ఆధ్వర్యంలో రేకొండ గ్రామపంచాయతీ ఆవరణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 238 మందికి ఉచితంగా బిపి,షుగర్,కంటి, మరియు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో డా. సాయిశ్రీ, డా. సతీష్, కంటి పరీక్షా నిపుణులు తిప్పారపు శ్రీనివాస్, అజయ్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 19 మందికి కంట్లో పొరలు ఉన్నట్లు గుర్తించి వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేపిస్తామని కంటి పరీక్ష నిపుణులు తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జింకల హరీష్ పాల్గొని రేకొండ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలందరికి వైద్య పరీక్షలు చేసినందుకు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ అనంతరం శాలువాతో ఘణంగా సన్మానించారు. మరిన్ని కార్యక్రమాలు రేకొండ గ్రామ ప్రజల కోసం అన్ని విధాలుగా సహాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లి అజయ్, కంది వాసు, తీగల సారయ్య, గోపగాని అనిల్,కోలిపాక మహేందర్, గందె తిరుపతి, దుద్దేల కౌశిక్, జింకల రత్నాకర్, జింకల భగత్, తీగల సూర్య, ఆడెపు తిరుపతి, బేర్ శ్రీకాంత్, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి పరిశీలకుడిని కలిసిన ప్రణవ్ బాబు

సూర్య, హుజురాబాద్



జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అభిప్రాయ సేకరణ నిమిత్తం కరీంనగర్‌కు విచ్చేసిన ఏఐసిసి పరిశీలకులు మానే శ్రీనివాస్, పిసిసి ప్రతినిధులు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణలను శనివారం మర్యాదపూర్వకంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు కలిశారు. ఈ సందర్భంగా వారితో పార్టీకి సంబంధించిన పలు అంశాలను చర్చించారు.ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలరు.

## ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

సూర్య, హుజురాబాద్



ఆయుర్వేద వైద్య గురువు ధన్వంతరి జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం లో శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్రబొజ్జు నారాయణ, సభ్యులు వెంకటయ్య, శంకర్, రాములు, ముల్కనూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 108 తో సత్వర సేవలు

సూర్య, హుజురాబాద్



రోడ్డు ప్రమాదాలతో పాటు ఎలాంటి విపత్కర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి 108 ద్వారా సత్వర సేవలు అందుతాయని 108 అంబులెన్స్ ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్ అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్‌లో 108 వాహనాల సిబ్బంది సేవలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ లోని 108 వాహన సిబ్బంది సేవలను, రికార్డులను ఆయన పరిశీలించారు. వారి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ సయ్యద్ ఇమ్రాన్, ఈఎంటి అజీముద్దీన్, పైలట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరలో బీసీ బందు ప్రశాంతం
**- బందులో పాల్గొన్న కాంగ్రెస్, బిజెపి, బిఆరెస్**

సూర్య, గంగాధర



తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ బీసీ జేఏసీ నాయకులు తలపెట్టిన బంద్ శనివారం ప్రశాంతంగా విజయవంతమైంది.కాంగ్రెస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులందరు బంద్ లో పాల్గొన్నారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. వివిధ రకాల వ్యాపార దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఆటో యూనియన్ సంఘాలు బంద్‌కు మద్దత్తు ప్రకటించి బంద్ పాటించాయి. ఈ సందర్భంగా పార్టీల నాయకులు మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు సముచిత స్థానం కల్పించడానికి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రత్యేకత చూపి రిజర్వేషన్ అమలయ్యేటట్లుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల నాయకులు, రాజ్యాధికార పార్టీ నాయకులు, అన్ని వర్గాల నాయకులు బంద్‌లో పాల్గొన్నారు.

## కందికట్కూరు రైలు బడి హైదరాబాద్ హెల్పింగ్ హైండ్స్

సూర్య, ఇల్లంతకుంట



మండలంలోని కందికట్కూరు లోని ప్రాథమిక పాఠశాల( రైలు బడి)కి హెల్పింగ్ హైండ్స్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారు సుమారు రూ.80 వేల విలువగల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్,షూ, నోట్ బుక్స్, పెన్సిల్స్, వైట్ టీ షర్ట్ పాయింట్స్, దీపావళి సందర్భంగా క్రాకర్స్ స్వీట్ బాక్స్, తల్లిదండ్రులకు గ్రోసరి ఐటమ్స్ చక్కెర పప్పులు డ్రై ఫ్రూట్స్ గోధుమపిండి లను వితరణ గా శనివారం అందజేశారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నిర్మల, జిల్లా సొసైటీ అధికారి రామకృష్ణ, ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల సిహెచ్ బాలనాగాచారి ల చేతుల మీదుగా వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ వాలంటీర్ బద్దం అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై బిజెపి వైఖరి స్పష్టం చేయాలి
**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

సూర్య కరీంనగర్



42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వైఖరి స్పష్టం చేయకపోవడం దుర్మార్గమని,ఆ పార్టీని బీసీలు నమ్మవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు.శనివారం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సందర్భంగా కరీంనగర్ లో సిపిఐ పార్టీ తెల్లవారుజామున బస్టాండ్ వద్ద బీసీ సంఘాలతో కలిసి బంద్ లో పాల్గొన్నదని, ఈ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగిందని,బీసీ సామాజిక వర్గానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ నాయకుల హోటళ్ళు బంద్ పాటించకపోవడంతో వాటిని మూసివేయించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బామండ్ల పెల్లి యుగేందర్,బీర్ల పద్మ, మచ్చ రమేష్, రామారపు వెంకటేష్, నాయకులు చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్ కుమార్,కేశబోయిన రాము,మాడిశెట్టి అరవింద్ కనకం సాగర్,తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్షం బంద్

సూర్య చిగురుమామిడి



చిగురుమామిడి, మండలం, అఖిలపక్షాల ఆధ్వర్యంలో రేకొండ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో, దుకాణాలను తెరుచుకోనీయకుండా షెటర్లను మూయించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. బీసీ సంఘాల నిరసనలో సిపిఐ, కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ,పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బోయిని వల్లభాయ్ పటేల్, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దేల సమ్మయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గందె చిరంజీవి, రజక సంఘం అధ్యక్షులు రంగయ్య, కొత్తపెల్లి పరశురాములు,రాజు,విలాసాగర్ అంజయ్య,యాదవ సంఘం సభ్యులు జినుకల కనకయ్య, కోలిపాక సంపత్, తంగళ్లపల్లి అంజయ్య, కొలకాని సంపత్, పిట్టల రాజేందర్,వివిధ పార్టీ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం

సూర్య గన్నేరువరం



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం రోజున బందు ప్రకటించడంతో గుండ్లపల్లిలో బిఆర్ఎస్. టిడిపి ఆధ్వర్యంలో బందు నిర్వహించడంతో షాపులు మూసి వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ మాజీ ఎంపీటీసీ గూడెల్లి ఆంజనేయులు గుణుకుల కొండాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు న్యాలపట్ల శంకర్ గౌడ్ గుండ్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాల్వ సంతోష్ గుండ్లపల్లి ఎక్స్ రోడ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పంబాల ఎల్లయ్య బిఆర్ఎస్ నాయకులు రేష వేణి రాజు వేషవేణి సాగర్ గన్నేరువరం టిడిపి మండల అధ్యక్షుడు గుండ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల 42 శాతం రిజర్వేషన్ డిమాండ్‌కు అన్ని వర్గాల సంఘీభావం

సూర్య, శంకరపట్నం



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్వహించిన బంద్‌కి శంకరపట్నం మండలంలో విస్తృత స్పందన లభించింది. బిసి సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు వ్యాపార, వర్తక సంస్థలు పూర్తిగా మూసివేయబడ్డాయి. సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నేతలు ఏకతాటి పైకి వచ్చి బిసిలకు సామాజిక న్యాయం సాధించాలంటూ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బంద్ విజయవంతమైంది. ఈ బంద్ బిసి హక్కుల పోరాటానికి మరింత ఊపునిచ్చిందని నాయకులు పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు గెలుపొందాలి

**- ట్రస్మ రాష్ట్ర కన్వీనర్,అఖిల భారతీయ యాదవ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ సొగాని కొమరయ్య యాదవ్**

**సూర్య కరీంనగర్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి గెలుపొందాలని ట్రస్మ రాష్ట్ర కన్వీనర్,అఖిల భారతీయ యాదవ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ సొగాని కొమరయ్య యాదవ్ అన్నారు. స్థానిక వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన అఖిలభారత యాదవ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశంలో సొగాని కొమరయ్య యాదవును ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన యాదవ సంఘం నేతలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సొగాని కొమరయ్య యాదవ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పిటిసిలుగా యాదవులు ఎక్కువ సంఖ్యలో గెలుపొందాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈనెల 24న మానకొండూరు మండలం చెంజర్లలోని అరవింద ఫామ్ హౌస్‌లో యాదవులకు రాజకీయ అవగాహన కోసం ప్రత్యేక రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన ఉన్న యాదవ కుల బాంధవులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో ప్రతి యాదవ సోదరుడు ప్రతి ఆదివారం రోజున మద్యం, మాంసం తినకూడదని ఏకగ్రవంగా తీర్మానించారు. దీనికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన యాదవ కుల బాంధవులందరూ అంగీకరించారని తెలిపారు. ఈ నిర్ణయాన్ని కార్యవర్గ సభ్యులు ఆయా జిల్లాలో ఉన్న యాదవ కుటుంబ సభ్యులకు తెలియజేసి విజయవంతం అయ్యేందుకు కృషి చేసేలా ప్రతి కార్యవర్గ సభ్యుడు పని చేయాలని నిర్ణయం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగారపు సత్యనారాయణ యాదవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ఏ.టి యాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేశం యాదవ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, సందెవేణి రాజేందర్ యాదవ్, కన్నెబోయిన ఓదెలు యాదవ్, చెర్ల పద్మ యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, దుండు రాజన్న యాదవ్, కాల్వ మలేష్ యాదవ్, బండి మల్లయ్య యాదవ్, జంగ కొమురయ్య యాదవ్, కొండ రవి యాదవ్, బబ్బురి కుమార్ యాదవ్, దాడి సంపత్ కుమార్ యాదవ్, పంబాల శ్రీనివాస్ యాదవ్, వేల్పుల ఓదెలు యాదవ్, పర్వతాలు యాదవ్, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ పాల్గొన్నారు.



# SGF జిల్లాస్థాయి బ్యాడ్మింటన్‌లో అద్విత విద్యార్థినులు జోనల్ మీట్‌కు ఎంపిక

**సూర్య కరీంనగర్**

అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినులు సఫా ఫాతిమా (తరగతి 9), ఆకాంక్ష (తరగతి 7) 69వ SGFI కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్లో అద్భుత ప్రతిభ కనబరచి కాంస్య పతకాలు సాధించారు.సఫా ఫాతిమా అండర్-17 బాలికల విభాగంలో, ఆకాంక్ష అండర్-14 బాలికల విభాగంలో మెరుగైన ప్రదర్శనతో రాణించారు.ఈ విజయం ఫలితంగా ఇద్దరు విద్యార్థినులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) ఆధ్వర్యంలో జరగబోయే జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ మీట్‌లో పాల్గొనే అర్హతను పొందారు. చైర్మన్ కోమరయ్య సొగాని ఈ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థినుల క్రమశిక్షణ, కృషి అద్విత పాఠశాల విలువలను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. మ్యానేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సొగాని విద్యార్థినుల విజయం అద్విత పాఠశాల సంపూర్ణ విద్యా తత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులు, కోచ్ అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ విద్యార్థినుల అంకితభావం, పట్టుదలని ప్రశంసిస్తూ, వారి విజయాలు ఇతర అద్విత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు.ఈ గర్వకారణమైన సందర్భంలో పాఠ శాల P.E. టీచర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. అద్విత కుటుంబమంతా సఫా ఫాతిమా, ఆకాంక్షలకు జోనల్ స్థాయి SGF బ్యాడ్మింటన్ మీట్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపింది.





# విద్యా ప్రమాణాల పెంపు కోసం శిక్షణ

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్‌కి విద్యా ప్రమాణాలను పరిశీలించడానికి, అభివృద్ధి పరచడానికి విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయచితుల లక్ష్మణరావు రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల అకడమిక్ స్టాండర్డ్స్‌ను గమనించి, వారికి తగిన విధంగా గ్రేడింగ్ ఇచ్చారు. ప్రతి విద్యార్థిలోని సామర్థ్యాలను గుర్తించి వాటిని వెలికి తీయడానికి, వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఎలా శిక్షణ ఇవ్వాలో ఆచార్యులకు మార్గదర్శనం చేశారు.అలాగే విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మ విశ్వాసం, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం అనుసరించాల్సిన పద్ధతులపై LPL, HPL గురించి ఉపాధ్యాయులకు విలువైన సూచనలు అందించారు. పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి మాట్లాడుతూ “అయచితుల లక్ష్మణరావు సూచనలను పాటించి విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తాము” అని తెలిపారు.రాబోయే రెండు నెలల తర్వాత లక్ష్మణరావు మళ్లీ పాఠశాలకి విచ్చేసి, గ్రేడింగ్ ప్రక్రియను పరిశీలించి మరిన్ని మార్గదర్శకాలు అందించేందుకు అంగీకరించారు.వారి పరిశీలనలని, సూచనలను అమలు చేస్తాము అని ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, మేచినేని దేవేందర్ రావు, ఎలగందుల సత్యనారాయణ, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, గోలి పూర్ణ చందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకులాదేవి తెలిపారు.



# క్రాకర్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని కేశపట్నం గ్రామంలో మహాలక్ష్మి క్రాకర్స్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తనుకు ప్రభాకర్ ఆహ్వానం మేరకు మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే, స్థానిక వ్యాపార అభివృద్ధికి ఇలాంటి కొత్త సంస్థలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని ప్రజలు సమీపంలోనే పటాకులు కొనుగోలు చేసే సౌకర్యం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు విస్తరించడం సంతోషకరమని అన్నారు. ప్రజలు సురక్షితంగా పటాకులు వినియోగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, యువకులు పాల్గొన్నారు.



# దీపావళి సంబరాలకు టపాకాయల దుకాణాలు రెడీ

**- ఇంటి ముందు వెలుగులు నింపుతున్న టపాకాయలు**

**సూర్య, హుజురాబాద్**

దీపాల పండుగ దీపావళి పర్వదినాన్ని పిల్లలు పెద్దలు సంతోషంగా జరుపు కోవడం కోసం టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆశ్వీజ మాసం అమావాస్య రోజున దీపావళి పండుగ జరుపుకోవడం ఆలవాయితీ. దీపా వళి పండుగ అంటేనే పిల్లలకు యువకులకు చెప్పరాని సంతోషం. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు టపాకాయలు కాల్చడం అంటే మహా సరదా. దీపావళి పండుగకు ప్రతి ఇంటి ముందు దీపాలు పెట్టడంతో పాటు కాకర పుల్లలు చిచ్చు బుడ్లు,లక్ష్మీ బాంబులు, రాకెట్లు, భూ చక్రాలు, విష్ణు చక్రాలు, సుతిలీ బాంబులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాల బాంబులు కాలుస్తూ సంతోషంగా పండగ జరుపుకుంటారు. టపాకాయలు కాల్చడం కోసం ప్రజలంతా టపాకాయల దుకాణాలకు వెళ్తుండడంతో పట్టణాల్లో మైదాన ప్రాంతాల్లో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేస్తారు. టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేయడానికి తప్పనిసరిగా ఫైర్ పోలీసు వారి అనుమతి అవసరం. అనుమతులు తీసుకున్న వారు దుకాణాలను ఏర్పాటు చేసి విక్రయిస్తుంటారు. కాగా టపాకాయల దుకాణాల వారి మధ్య నెలకొన్న పోటీతో టపాకాయల అమ్మకాలు కిలోల చొప్పున అమ్మడం ప్రారంభిం చారు. ఏది ఏమైనా పిల్లలకు పెద్దలకు యువకులకు ఇష్టమైన టపాకాయలు కాల్చుకునే దీపావళి పండుగ ఆనందంగా జరుపుకుంటారు.

# ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న మిగిలిన అర్హులకు కూడా ఇండ్లు మంజూరు చేస్తాం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**- ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**

దుర్షేడ్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదని పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మోసం మాటల గారడి తప్ప వేరే ఏమీ లేదని విమర్శించారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని మిగిలిపోయిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,మండల్ ప్రెసిడెంట్ కంరెడ్డి రాంరెడ్డి,గాజుల అంజయ్య,మీసాల సాయిలు, బుర్ర హరీష్ గౌడ్, పాలకుర్తి లక్ష్మన్గౌడ్,కాశిపాక మురళి కృష్ణ, గాజుల శివ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్షుని ఎన్నిక అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత జరుగుతుంది

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి ఎన్నికపై జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్ కర్ణాటక రాష్ట్ర హంగళ్ నియోజకవర్గ శాసనసభ్యులు మానే శ్రీనివాస్, ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, అత్రం సుగుణ, మ్యాడమ్ బాలకృష్ణ, గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడి ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధుల అభిప్రాయం తీసుకున్న తర్వాతే ఎంపిక ఉంటుందన్నారు.



# సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా పోయిన ఫోన్ అప్పగింత

**సూర్య కరీంనగర్**

కోల మనిదీప అనే వ్యక్తి తన రెడ్మీ ఫోనును చెలిమడ ఆనందరావు ఆసుపత్రిలో పోగొట్టుకున్నాడు. శంకరయ్య అనే వ్యక్తి తన ఫోను తీగలగుట్టపల్లిలో పోగొట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫోన్లను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఆదిలాబాద్, నిజామాబాద్‌లో ఉన్నదని కనుక్కొని రికవరీ చేయడం జరిగింది. శనివారం రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్లను సంబంధిత యజమానులకు అప్పగించారు. ఇట్టి ఫోన్లను రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.



# పారమిత వరల్డ్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

**సూర్య కరీంనగర్**

అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో శనివారం రోజు ముందస్తు దీపావళి వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ ముందుగా దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీపావళి ముందస్తు వేడుకలలో విద్యార్థులు రంగు రంగుల దుస్తులతో ఆకట్టుకునే నృత్యాలు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. దీపావళి నేపథ్య పాటలు పాడి అలరించారు.విద్యార్థులే పాఠశాల ప్రాంగణం అంతా పూలతో అందంగా అలంకరించారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బాణాసంచా కాల్చుతూ ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ “దీపావళి పండుగ మనసులోని చీకట్లను తొలగించి వెలుగును ప్రసరించే పండుగ. సత్యం, కర్తవ్య నిబద్ధత, సహనంతో ముందుకు సాగాలని ” అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వియూఎం ప్రసాద్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# దుకాణాలు చిన్నవే...ప్రమాదాలు పెద్దవి...

## - ఎక్కడ పడితే అక్కడే టపాకాయల దుకాణాలు - ఆ ఒక్కడికే నిబంధనలు - నిబంధనలు పాటించని వ్యాపారులు - రోడ్లపై అమ్మకాలు

**సూర్య, మెట్‌పల్లి**

దసరా, దీపావళి పండుగ సందర్భంగా ప్రజలం దరూ కాల్చే టపాకాయలను జనాల రద్దీ లేని ఏరియాల్లో, ప్రమాదాలు జరిగిన ప్రజలకు ఇబ్బంది కలగని మైదాన ప్రాంతాల్లో టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు అనుమతులు ఇస్తారు. కానీ మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, కూరగాయల మార్కెట్ ఏరియాతో పాటు పలు వార్డులలో ప్రధాన రహదారుల గుండానే ఇతర దుకాణాల ముందరనే టపాకాయల స్టాళ్లను ఏర్పాటు చేసి.. సదరు నిర్వాహకులు టపాకాయలను అమ్మకాలు చేస్తున్నారు. ఈ దుకాణాల ముందు కొనుగోలుదారులు వాహనాలను నిలిపివేస్తున్నారు. ప్రధాన రోడ్లపై వాహనాల నిలుపుదలతో.. రోడ్లన్నీ వాహనాలతో చిందరవందరగా ట్రాఫిక్ ను తలపిస్తున్నాయి. గత దసరా పండుగ రోజు రోడ్ల పై టపాకాయల దుకాణాలను ఏర్పాటు





చేసి విక్రయాలు జరిపిన ఈ టపాకాయల దుకాణాల సైడ్ పోలీస్, ఫైర్, మున్సిపల్ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా టపాకాయల దుకాణాలను నిర్వహిస్తున్న ఆ దుకాణాల వద్ద ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారో..మితిమీరిన వాహనాల రద్దీతో రోడ్డు ప్రమాదాలు ఏమైనా సంభవిస్తే ఎవరు బాధ్యత వహించనున్నారో తెలియడం లేదు. ప్రజల రక్షణ.. చూసేవారు.. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులే ఇలా చూసి చూడనట్లుగా ఉండడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- ఆ ఒక్కడికే నిబంధనలు..**

కానీ ఈ నిబంధనలు మాత్రం ఒక్కడికే వర్తిస్తాయి అన్నట్లు ఆ ఒక్క వ్యక్తి మాత్రం పట్టణ శివారులో టపాసుల దుకాణం ఏర్పాటు చేసుకొని నిబంధనలు పాటిస్తూ అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని టపాసులు విక్రయిస్తున్నాడు. కానీ పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ ఎలాంటి నిబంధనలు లేకుండా టపాసులు విక్రయిస్తున్నారు. అయినప్పటికీ వాటిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం లేదని ప్రజలు అంటున్నారు.

**- దుకాణాలు చిన్నవే.. ప్రమాదాలు పెద్దవి**

రోడ్లపై అనుమతులు లేకుండా ఎలాంటి జాగ్రత్త చర్యలు పాటించకుండా ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాలు చూడడానికి చిన్నవిగా కనిపించిన ప్రమాదాలు జరిగితే మాత్రం పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. జనావాసాల మధ్య టపాసుల దుకాణం ఏర్పాటు చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ వ్యాపారులు మాత్రం వాటిని పట్టించుకోవడం లేదు. ఎటువంటి ప్రమాదం జరగకముందే రోడ్లపై టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# వైద్యాధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

## - పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి. వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి..ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ సీల వారీగా ప్రసవాలు, ఎన్ఆర్సీ రిపోర్ట్, ఆరోగ్య మహిళ, ఎన్‌సీడీ రిపోర్ట్, డెంగీ కేసులు, శుక్రవారం సభ, టీబీ



కేసులు, వ్యాక్సినేషన్, ఓపీ, ఐపీ కేసుల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి స్క్రీనింగ్ నిర్వహించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్ కేసుల వివరాలు, ప్రైవేటు నుంచి ప్రభుత్వాసుపత్రులకు ఎంతమంది వచ్చారో తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఇమ్యునైజేషన్ పూర్తి కాకపోవడం, ప్రసవాల సంఖ్య తగ్గడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపి,ఐపీ సేవలు పెంచితే ప్రసవాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ సాధారణ ప్రసవం జరిగేలా కౌన్సె లింగ్ చేయాలన్నారు. వారి రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రతివారం ఆశాలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి అన్ని వివరాల డేటా నమోదు చేయించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. నిక్షయ్ పోర్టల్ లో టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయిస్తే ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నారు.



**- నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి**

ప్రతి పీహెచ్సీలో జరిగిన ప్రసవాలు, వైద్యం పొందిన రోగుల సంఖ్యతో నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.ఆరేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు రాయవద్దని వైద్య అధికారులకు సూచించారు. అంతకుముందు మాతామరణాలపై సమీక్ష నిర్వహించగా మెడికల్ ఆఫీసర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు తప్పనిసరిగా ఎంసీపీ కార్డు పై, కేసు షీట్ పై సంతకాలు చేసి కేసు వివరాలు రాయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, పీఓ సనా, పీహెచ్ సీ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సంపత్ కుమార్‌ను సన్మానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**

మండలంలోని గట్టెపల్లి గ్రామానికి చెందిన సంపత్ కుమార్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభినందిస్తూ సన్మానం చేశారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాళోజి జాతీయ సాహిత్య పురస్కారం 2025 అవార్డును సంపత్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే విజయరమణరావు ను సంపత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ 52 గ్రంథాల రచయిత సంపత్ కుమార్ కు జాతీయ పురస్కారం రావడం అభినందనీయమన్నారు. తెలంగాణ భాష మీద పరిశోధన చేసి గ్రంథాలు రచించి, కరాటే, యోగ విద్య లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంపత్ కుమార్ సమాజసేవ కార్యక్రమాల్లో పాల్గొని, 68 సార్లు రక్తదానం చేయటం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా గట్టెపల్లి గ్రామానికి చెందిన సుల్తానాబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనాయక్ దామోదర్ రావు, నాయకులు కొలిపాక పెద్దన్న, మాజీ ఎంపిటిసి శంకర్, కోడం అజయ్, ధనాయక్ శ్రీనివాస రావు, నగునూరి వెంకటేశం, ఆవోప జిల్లా కార్యదర్శి పల్లా సురేష్, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ సంపత్ కుమార్ ను అభినందించారు.



### ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**సూర్య, ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా, వర్షకొండ గ్రామంలో (ఈజీఎస్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన అంగన్వాడీ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించినారు.ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా మరియు వర్షకొండ గ్రామంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించని వారు ఉంటే వెంటనే ప్రారంభించాలని తెలిపారు.ఇండ్ల పనులు ప్రారంభం చేయనటువంటి లబ్ధిదారులకు రెండు, మూడు నోటీసులు అందించి అర్హులైన వారికి కేటాయించాలని అధికారులను ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్ ,హౌసింగ్ పిడి ప్రసాద్, ఎంపీడీవో, తహశిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### అనాధగా మారిన సాద్విన్‌కు అండగా నిలిచిన ఎమ్మెల్యే

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన 5వ తరగతి విద్యార్థి సాద్విన్ తల్లితండ్రులను కోల్పోయి అనాథగా మారిన విషయం తెలిసిందే. కాగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం స్వాద్విన్ ను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అలాగే 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం వెంటనే అందేలా చూడాలని ఆదేశించడం తో పాటు భవిష్యత్తులో అన్ని విధాలా బాలుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుక్కల స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### సెల్ ఫోన్ అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డి పల్లికి చెందిన రాయనవేణి సాగర్ పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను వీణవంక పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా స్వాధీనం చేసుకుని శనివారం బాధితునికి ఎస్ఐ ఆవుల తిరుపతి అందించారు. రాయనవేణి సాగర్ 23 మే 2025 రోజున సెల్ ఫోన్‌ను పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ రఘుపతి సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రాయనవేణి సాగర్ కు ఎస్ఐ అప్పగించారు.

### ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన మోరే ఋషి అనే విద్యార్థి శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఋషి జమ్మికుంటలో ఐటిఐ సెకండియర్ చదువుతున్నాడు. ఋషి ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. ఋషి మృతి తో కుటుంబంలో విషాదం నెలకొంది. ఎదిగిన కొడుకు కళ్ళ ముందే మరణించడంతో ఆ కుటుంబం కన్నీళ్ళ పర్యంతం అయింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### SGFI సెలక్షన్ లో ఉత్తమ ప్రతిభ చాటిన తేజస్ టీమ్

**సూర్య, కరీంనగర్**



69వ SGFI అండర్-17 క్రికెట్ టోర్నమెంట్ జోనల్ స్థాయిలో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థి బి. అభి ఎంపిక అవ్వడం జరిగింది.విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా చురుకుగా పాల్గొనాలని అలాగే జోనల్ స్థాయికి ఎంపికైన అభిని, క్రికెట్ కోచ్ నరేష్ ను తేజస్ జూనియర్ కళాశాల చైర్మన్ CH. సతీష్ రావు అభినందించడం జరిగింది.

# అందరూ శాఖాహారులైతే కోడెట్లపోయే..!?

## - ఎవరి మీద పార్టీల పోరాటం - బీసీ వర్గాల ఓటు బ్యాంకు కోసమే వీరి ఆరాటమా..!
## - రాజకీయ ప్రయోజనాల కోసం బీసీలను వాడుకుంటున్న పార్టీలు
## - విస్మయం కలిగిస్తున్న ప్రస్తుత స్వార్థపూరిత రాజకీయ విన్యాసం

**సూర్య, శ్రీరాంపూర్**

ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ బీసీ బంద్, ఇతర రాజకీయ పరిణామాలను చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. "అందరూ శాఖాహారులే... మరి కోడెట్ల పోయే" అనే నానుడిని గుర్తు చేస్తోంది. సమస్య మూలాలు తెలుసుకోకుండా ఇష్టాను సారం అన్ని పార్టీలు మద్దతు ఇవ్వడం విస్మయం కలిగిస్తోంది. ఇది ప్రస్తుత స్వార్థపూరిత రాజకీయాల విన్యాసంగా మేధావులు, సాధారణ పౌరులు అభివర్ణిస్తున్నారు. బంద్ పిలుపుకు అందరూ మద్దతు ఇచ్చినప్పుడు వీరి పోరాటం ఎవరిమీద అనే ప్రశ్న తలెత్తుతోంది. తమ ఓటు బ్యాంకు ఎక్కడ గల్లంతవుతుందనే అనుమానంతో అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- రాజకీయ పబ్బం కోసమే...**

తమ రాజకీయ పబ్బం గడపడానికి వివిధ పార్టీలు బిసి రిజర్వేషన్ కు మద్దతిస్తున్నాయని సామాజిక విశ్లేషకులు అంటున్నారు. 42 శాతం రిజర్వేషన్ను బిసి వర్గాలకు కేటాయించాలని కోరుతూ శనివారం తెలంగాణ వ్యాప్తంగా బంద్ నిర్వహించారు. ఈ బంద్ లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ కూడా పాల్గొంది. ఇతర ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు కూడా బీసీ రిజర్వేషన్ పెంపుకు మద్దతు తెలిపాయి.

**- 50% రిజర్వేషన్ మించకూడదని...**

వివరాల్లోకి వెళితే... భారత రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదని గతంలో కోర్టులు తీర్పు చెప్పాయి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బీసీ వర్గాలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వాదన కోర్టులో నెగ్గలేకపోయింది. దీంతో బీసీ రిజర్వేషన్ల సమస్య కనుమరుగయింది. 25 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్ళింది. ఇప్పుడు కాంగ్రె



స్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధిస్తామని చెబుతూ ఏకంగా స్థానిక సంస్థల ఎలక్షన్లలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో కొందరు కోర్టుకు వెళ్లడంతో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం, ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం, సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ తీర్పు వెలువరించడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల వ్యవస్థ గందరగోళంలో పడింది. వాస్తవంగా వివిధ రాష్ట్రాలు ఏదైనా సమస్యపై ఏకగ్రీవంగా తీర్మానించిన అనంతరం దాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. ఇక్కడ ఆ సమస్యపై పార్లమెంటులో చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందితేనే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. కానీ కొన్ని పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను బీసీ వర్గాలను మభ్య పెట్టేందుకు సాధ్యం కాని సమస్యలను ముందుకు తీసుకొచ్చి ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నాయి. అయితే అసలు విషయం గతంలో బీసీలకు 33% రిజర్వేషన్ కల్పించని కోర్టులు, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 9 కు టిఆర్ఎస్ శాసనసభ్యులు ఎందుకు సమర్థించారు.. కేంద్రంలో పార్లమెంటులో ఆమోదం పొందుతూనే అమలయ్యే జీవోకు బిజెపి పార్టీ శాసనసభాపక్షం సమర్ధించడం పట్ల అంతర్యం ఏమిటో, అదే విధంగా పార్లమెంటులో ఆమోదం కాకుండా చెల్లని జీవోను కాంగ్రెస్ పార్టీ ఎందుకు తీసుకొచ్చిందో అర్థం కాని పరిస్థితి. వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పార్లమెంట్లో ఆమోదింపజేసి, చట్ట సవరణ చేయాలి. అప్పుడే బీసీ రిజర్వేషన్ అమలవుతుంది. కానీ కేంద్ర ప్రభుత్వం బీసీల జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోరకంగా ఉంది. కాబట్టి బీసీ గణన(కుల గణన) అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు విషయం గురించి ఆలోచిస్తామని చెబుతున్నారు.

**- కేంద్రంపై ఒత్తిడి తెచ్చి...**

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధినాయకులు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంటులో బిల్లు ఆమోదింప చేయాల్సి ఉండగా, దాన్ని పక్కకు పెట్టి తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు 42 శాతం బీసీ రిజర్వేషన్ కావాలని బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి అన్ని పార్టీలతో కలిసి మద్దతు తెలపడం హాస్యాస్పదంగా ఉందని పలువురు అంటున్నారు. అసలు ఈ బీసీ బంద్, బీసీ రిజర్వేషన్ల పోరాటం ఎవరిపై చేస్తున్నారు? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ అమలు చేసి తాము క్రెడిట్ పొందాలని యోచిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత వరకు ఈ సమస్యను ముందుకు తీసుకెళ్తుందో వేచి చూడాలి. రాష్ట్రంలోని బిజెపి నాయకులు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్ చట్ట సవరణ చేస్తారా? లేదా మాటలతోనే పూట గడుపుతారా అనే అంశం తేలాల్సి ఉంది. ఇదంతా కూడా బీసీల ఓట్ల కోసమే రాజకీయ నాయకులు ఈ కపట నాటకాలు ఆడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా ప్రజల్లో లేనిపోని ఆశలు రేపి సాధ్యం కాని పనులు అమలు చేస్తామని చెప్పడం ప్రజల్ని మోసం చేయడమే అవుతుందని అంటున్నారు. ఇకముందు ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పై ఎలాంటి చర్యలు తీసుకుంటాయో వేచి చూడాల్సిందే.

## బీసీ బంద్ ఇల్లంతకుంటలో విజయవంతం

**సూర్య, ఇల్లంతకుంట**



బీసీ సంఘాల జె ఏసీ పిలుపు మేరకు ఇల్లంతకుంటలో బీసీ బంద్ విజయవంతం అయింది. శనివారం మండల కేంద్రంలోని వాణిజ్య వ్యాపారస్తుల దుకాణాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల స్వచ్ఛందంగా మూసివేశారు. కాంగ్రెస్,టీడీపీ పార్టీలతో పాటు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ బిసి లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్రం సమగ్ర కుటుంబ సర్వేలు నిర్వహిస్తే 60 శాతం ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్లో చర్చలు జరిపి ఆమోదం తెలిపిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, నియోజకవర్గఅధికార ప్రతినిధి పసుల వెంకటి, మహిళాకాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు తీగల పుష్పలత, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి, బి సి సంఘాల నాయకులు గజ్జెల రాజశేఖర్ గౌడ్, టీడీపీ పార్టీ అధ్యక్షుడు ఎల్లోజి, కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎండి జమాల్, నాయకులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం

**సూర్య, మెట్పల్లి**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేప ట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం మెట్పల్లి డివిజన్ కేంద్రంలో బంద్ విజయవంతమయింది.ఆయా పార్టీ శ్రేణులు, సంఘాల నాయకులు బంద్కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార, రవాణా,వాణిజ్య, అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

## బిసి బందులో పాల్గొన్న బిజెపి నాయకులు

**- కాంగ్రెస్ హామీ మోసపూరితమని అనిల్ విమర్శ**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు కోసం నిర్వహించిన బిసి బందులో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు సమర్థవంతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను మూసి వేయించారు. ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల వాగ్దానం మోసపూరితమని, బిసిల ముసుగులో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ అసంబద్ధ వాగ్దానాలతో ప్రజలను గందరగోళపరుస్తోందని ఆరోపించారు. బిసి ల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముందుగా మంత్రివర్గంలో 42 శాతం బిసిలకు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య తో పాటు దొంగల రాములు, రాసమల్ల శ్రీనివాస్, కొయ్యడ అశోక్, బిజిలి సారయ్య, గూళ్ళ రాజు, సుధగోని శ్రీనివాస్, బోడ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐలోనే పత్తికి మద్దతు ధర

**- రైతులు కపాస్ కిసాన్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలి**

**- ఎఇఓ అర్చన**

**సూర్య, ఇల్లంతకుంట**



పత్తి పండించిన రైతులు తమ యొక్క పత్తిని సీసీఐకి మద్దతు ధరకు విక్రయాలు జరుపుకోవాలని, ప్రతి రైతు మొబైల్లో "కపాస్ కిసాన్" యాప్ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని గాలిపల్లి క్లస్టర్ ఏఈఓ అర్చన అన్నారు. శనివారం మండలంలోని గాలిపల్లి లో రైతులతో మాట్లాడారు. రైతులు తమ మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి, స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ బుక్ అయిన తేదీకి,మిల్లుకు పత్తిని తీసుకుని వెళ్లాలని, స్లాట్ బుక్ చేసుకోకుండా పత్తిని తీసుకెళితే కొనుగోలు చేయుటకు అవకాశం లేదని తెలిపారు. పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవడం కోసం మీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల దగ్గరికి వెళ్లి చేయించుకోగలరని సూచించారు.

## బిసి రిజర్వేషన్ల బంద్కు బీఆర్ఎస్, బీజేపీ మద్దతు హాస్యాస్పదం

**- కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కడగండ్ల తిరుపతి**

**సూర్య, ఇల్లంతకుంట**



బిసి రిజర్వేషన్ల బంద్ కు బిఆర్ఎస్,బిజెపి పార్టీలమద్దతు తెలపడం హాస్యాస్పదం అని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్, యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి అన్నారు.ఈ సందర్భంగా కడగండ్ల తిరుపతి మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ల కోసం తల పెట్టిన బంద్కు బీఆర్ఎస్, బీజేపీ మద్దతు తెలపడం పూర్తిగా హాస్యాస్పదం గా అనిపిస్తోందన్నారు. 2018లో బీసీలకు ఉన్న 34 శాతంగా ఉన్న రిజర్వేషన్ను 23 శాతానికి తగ్గించింది అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.మరోవైపు, గవర్నర్ను వారు నామినేట్ చేయడంతోనే, రిజర్వేషన్ బిల్లు పై సంతకం చేయకుండా అడ్డుకట్ట వేస్తున్నది కేంద్రాన్ని పాలిస్తున్న బీజేపీ.ప్రస్తుతం నిజాయితీగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ పెట్టాలని ప్రయత్నించింది, కాంగ్రెస్ పార్టీ మాత్రమే.బీసీ వాదానికి ఎప్పుడూ అండగా నిలబడని ఈ పార్టీలు నేడు బంద్లో పాల్గొని సవతి తల్లి ప్రేమ చాటుకుంటున్నారన్నారు. ఉద్యమం కాదు,తెలంగాణలో బీసీలను మభ్యపెట్టడానికి బిజెపి, బిఆర్ఎస్ ఆడుతున్న రాజకీయ నాటకం మాత్రమేనన్నారు.

## చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం అన్ని పార్టీల నాయకులు మద్దతుతో బంద్ నిర్వహించారు. వ్యాపార సముదాయాలు విద్యాలయాలు మూతపడ్డాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఏ ఒక్కరు బీసీ రిజర్వేషన్లపై మాట్లాడక పోవడం దారుణమన్నారు. ఎస్సీలు, బీసీలు రాజకీయంగా ఎదగాలంటే జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.ఈ బంద్ ఇక్కడితో ఆగదు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకుడు మల్లారపు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, నాయకులు మనోజ్, మల్లేశం, సత్తయ్య, రవి, చంద్రమౌళి,నరసయ్య, అజయ్, సంజీవ్, రాజేశం, ముత్యం,బొంగు తిరుపతి, వివిధ పార్టీల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్సీ ఉద్యోగుల లైజనింగ్ ఆఫీసర్ల నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఎస్సీ ఉద్యోగుల లైజనింగ్ ఆఫీసర్లను యాజమాన్యం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కొత్తగూడెం-కార్పొరేట్కు డా.మాలతి కొమ్ము, ఆర్జీ-2 కు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎస్.సంతోష్ కుమార్ ను, ఆర్జీ-3 కి అడిషనల్ మేనేజర్ జి.మహేష్ ను, ఎస్టీపిపి పవర్ ప్లాంట్ కు డిజిఎం జె.శ్రీనివాస్ ను, మందమర్రి కి ఎస్ఈ ఏ.చంద్రమౌళి ని, శ్రీరాంపూర్ కి సివిల్ డిజిఎం కె.ఆనంద్ కుమార్ను,బెల్లంపల్లికి సీనియర్ పీవో డి.ప్రశాంత్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# సనాతన ధర్మమే లక్ష్యం...

## - ఆలయాల పరిరక్షణ ముఖ్యం - బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు - పలు ఆలయాల సందర్శన

**సూర్య మల్యాల**

సనాతన ధర్మాన్ని కాపాడడమే లక్ష్యంగా, ఆలయాల పరిరక్షణ కోసం దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్, విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, మహా మండలేశ్వర్ 108 డాక్టర్ మహంత్ సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ తెలిపారు. ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు దేవాలయ ఆగమ పాఠశాల విద్యార్థులచే వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ



ఆంజనేయ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం

**- పీఠదిపతులు మాట్లాడుతూ...**

"సనాతన ధర్మం అంటేనే శాశ్వతమైన విధి. ఇది కాలాతీతమైన సత్యాన్ని ప్రతిబింబిస్తుందిబీ విశ్వం యొక్క ఉనికికి ఇది మూలం" అని పేర్కొన్నారు. విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు దేవాలయాల్లో ధర్మ పరిరక్షణ కోసం అనేక ధర్మ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ఉన్న పురాతన ఆలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా పురాతన ఆలయాలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించి పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీకాంతా రావు,ఆలయ ప్రధాన అర్చకులు రామ కృష్ణ, రఘు, స్థాన చార్యులు,కపిందర్ స్వామి ఉప ప్రధాన అర్చకులు చిరంజీవులు ఆలయ పర్యవేక్షకులు. సునీల్ కుమార్, చంద్ర శేఖర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ సంపూర్ణం... వెల్లువెత్తిన నిరసనలు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా బీసీ బంద్ సంపూర్ణంగా కొనసాగింది.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చిన బంద్ విజయవంతంగా ముగిసింది.అన్ని వర్గాల ప్రజలు,వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా మద్దతు పలకడంతో పట్టణం నిర్మానుష్యంగా మారింది.బీసీల రిజర్వేషన్ల డిమాండ్కు మద్దతుగా ఉదయం నుండే పెద్దపల్లి పట్టణంలోని వ్యాపార,వాణిజ్య సముదాయాలు,దుకాణాలన్నీ స్వచ్ఛందంగా మూతపడ్డాయి.సినిమా హాళ్లు, పెట్రోల్ బంకులు సైతం బంద్లో పాల్గొన్నాయి. ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలకు ముందుగానే సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇళ్లకు పరిమితమయ్యారు.అత్యవసర సేవలు మినహా,అన్ని రంగాలు పూర్తిగా నిలిచిపోయాయి.జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్సులు బస్టాండ్ కే పరిమితమయ్యాయి. బీసీ సంఘాల



నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నేతలు బస్టాండ్ వద్ద నిరసన ప్రదర్శనలు చేపట్టడంతో ఒక్క బస్సు కూడా బయటకు రాలేదు.దీంతో బస్టాండ్ ప్రయాణికుల రద్దీ లేక వెలవెలబోయింది.సాధారణ ప్రజలు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ప్రైవేట్ వాహనాలు కూడా తక్కువగా తిరగడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది.వివిధ రాజకీయ పార్టీల నాయకులు,బీసీ సంఘాల నాయకులు పెద్దపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. బీసీలకు న్యాయమైన 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదని వారు నినదించారు.బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడంలో జరుగుతున్న జాప్యాన్ని తీవ్రంగా ఖండించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ బంద్ పట్టణంలో సంపూర్ణంగా విజయవంతం అయిందని,ఇది తమ డిమాండ్కు ప్రజల మద్దతుకు నిదర్శనమని బీసీ సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ డిమాండ్ను వెంటనే పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# ఆకట్టుకున్న ఎక్స్ప్లోరికా పాఠశాల "త్విష" - 2025 దీపావళి వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని రేకుర్తి, రాజశ్రీ కన్వెన్షన్స్ ప్రాంగణంలో ఎక్స్ప్లోరికా పాఠశాల ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకుని "త్విష", అంటే 'అంతర్గత వెలుగు' అనే పేరుతో అత్యంత వైభవంగా, అర్థవంతంగా వేడుకలను నిర్వహించారు.చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా, విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా, దీపావళి ప్రాముఖ్యతను తెలిపే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ (ఆహార దుకాణాలు), క్రాఫ్ట్ స్టాల్స్ (చేతివృత్తుల దుకాణాలు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే, విద్యార్థులు గీసిన చిత్రాలతో కూడిన కళా ప్రదర్శన (ఆర్ట్ ఎగ్జిబిషన్) కూడా కార్యక్రమానికి అదనపు శోభను తెచ్చింది.ఈ సందర్భంగా, పాఠశాల విద్యార్థులలో సామాజిక బాధ్యత, దాతృత్వం వంటి గొప్ప విలువలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఫుడ్, క్రాఫ్ట్ స్టాల్స్ అమ్మకాల ద్వారా సేకరించిన మొత్తాన్ని అంధ పాఠశాల, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు విరాళంగా అందించనున్నట్లు నిర్వాహకులు





ప్రకటించారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఇలాంటి పండుగ వేడుకల ద్వారా విద్యార్థులు సృజనాత్మకత, దాతృత్వం మరియు మన సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ప్రసూన ,రష్మిత, అనుకర్ రావు, రాకేష్, ప్రాచి,వియుఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ శర్మిష్ఠ, పాల్గొని వేడుకల విజయవంతానికి తమ వంతు సహకారం అందించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం కమ్మరిపేట తండాకు చెందిన మాజీ సర్పంచ్ సూర్యనాయక్ కుమారుడు వివాహం శనివారం జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, ప్రభాకర్ రావు, ప్రతాప్ రెడ్డి, రాములు నాయక్, సంతోష్, మహేందర్, గోపు పర్శరాములు, గంగాధర్, జగన్ నాయక్, తిరుపతి నాయక్, శివతేజ, సాయి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటి నరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శనివారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 164 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 69 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా,14 మంది ఉద్యోగులు హాజరై, 11 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటు జిఎం బి.వి.సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, టి.మల్లిక, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి మనోజ్ కుమార్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## - మండల విద్యాధికారి సీతాలక్ష్మీ

**సూర్య ధర్మపురి**



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ధర్మపురి మండల విద్యాధికారి సీతా లక్ష్మీ పేర్కొన్నారు. శనివారం మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కమలాపూర్లో నిర్వహించిన స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతా లక్ష్మీ మాట్లాడుతూ అందరు సమన్వయంతో పని చేస్తేనే పరిశుభ్రత సాధ్యమవుతుందని అన్నారు.ఆరోగ్యకరమైన వాతావరణం కోసం పరిశుభ్రత అత్యవసరం అని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం లాంటివి చెయ్యాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏదుల మహేష్ మాట్లాడుతూ క్లీన్ ఇండియా బ్యూటిఫుల్ ఇండియా నినాదం తో పన్నెండు రోజుల స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం చెత్త రహిత భారతదేశం పట్ల విద్యార్థులకు, సమాజానికి అవగాహన కల్పించడము, ప్రచారం చేయడం లక్ష్యంగా అక్టోబర్ 17 నుండి అక్టోబర్ 31 వరకు ప్రతి ఒక్క పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మ్యాన పవన్ కుమార్, గజ్జెల్లి సునీత, సంద వెంకటేష్, నూనావత్ రాజేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలి

## - నాగారంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సందర్శన

**సూర్య కోనరావుపేట**



రైతులు వ్యవసాయంలో సాంకేతికతను వినియోగించుకుని ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు సూచించారు. శనివారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు సాంకేతిక జ్ఞానాన్ని అందించాలని పలు సూచనలు సలహాలు అందించారు. వాతావరణ కేంద్రం, ఐ ట్రాపర్, పరికరాల వినియోగంపై వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. వాతావరణం మార్పులు, కీటకాల దాడులపై పంటలపై చూపే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి తగు జాగ్రత్తలు పాటించి ఆర్థిక నష్టాలను నివారించవచ్చని సూచించారు. రైతులు తమ అనుభవాలను సమస్యలను విద్యార్థులతో పంచుకోగా, సమస్యలకు పరిశోధనాత్మక పరిష్కారాలను కనుగొనందుకు కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు నాగారం గ్రామంలో క్షేత్ర స్థాయిలో అమర్చిన స్మార్ట్ కెమెరా ఆధారిత ట్రాప్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక పరికరాల పనితీరుపై అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. రైతులకు డిజిటల్ సాంకేతికత ద్వారా వ్యవసాయం అనేది లాభసాటిగా చేయొచ్చు ని ప్రొఫెసర్ డాక్టర్ సునీల్, సహాయ ఆచార్యులు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ విలాకర్, రైతులు, అట్రాక్ట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు, మేకల ప్రకాష్, కిషన్ రావు, రామచంద్రం, స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

### దీపావళి పండుగ సందర్భంగా

# సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం

- ఆకర్షణీయ విద్యుత్ కాంతులు, పూల అలంకరణలతో కనువిందు చేసేలా శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణంలో శరవేగంగా ఏర్పాట్లు...
- 19న ధన త్రయోదశి, 20న నరక చతుర్దశి, దీపావళి పండుగ
- అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శ్రీ శివ వైభవ (పురాణం) ప్రవచనములు
- దీపావళి వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య, కరీంనగర్**



దీపావళి పర్వదిన మహెూత్సవానికి కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శరవేగంగా ముస్తాబవుతుంది. శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల కొలువుదీరిన మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి పండుగ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 19 నుండి 21 వరకు జరిగే దీపావళి పర్వదిన మహెూత్సవ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయ ప్రాంగణం ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు. దీపావళి పర్వదిన మహెూత్సవ వేడుకల్లో భాగంగా 19వ తేదీ ఆదివారం రోజున ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లకు నానాలతో పూజ, పుష్పాభిషేకం, రాత్రి 7.30 గంటల నుండి అమ్మవార్లకు మహాభిషేకం, మంగళ ద్రవ్యాభిషేకం , 20 తేదీ సోమవారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండుగ సందర్భంగా ఉదయం 8గంటలకు అమ్మవార్లకు మహాహారతి, ఉదయం 9 గంటలకు లక్ష్మి కుబేర హెూమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

**- భక్తులకు కొంగుబంగారం...**

**కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు**

**శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు.**

ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులనే భక్తుల విశ్వాసం. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఇటీవల జరిగిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కనివిని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా , లక్షలాది భక్తుల రాక సందడితో కన్నుల పండుగగా కొనసాగాయి.

అలాగే దీపావళి పర్వదిన వేడుకల్లో శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి దర్శనం శుభం, లక్ష్మీప్రదం అయినందున సమస్త హిందూ బంధువులందరూ దీపావళి పర్వదిన మహెూత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

**- అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శ్రీ శివ వైభవ ప్రవచనములు....**

పవిత్ర కార్తీక మాస పంచపర్వాలలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు ప్రతి రోజు సాయంత్రం 6 .30 నుండీ పౌరాణిక ప్రవర, ప్రవచన చక్రవర్తి, వేదమూర్తులు శ్రీ మల్లాది చంద్రకర శాస్త్రి ప్రియశిష్యులు బ్రహ్మశ్రీ డా. గర్రెపల్లి మహేశ్వర శర్మచే మహాశక్తి దేవాలయంలో శ్రీ శివ వైభవం (పురాణం) పై ప్రవచనములు జరగనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగరని కోరారు.



## వైద్య చికిత్స విధానంలో ఫిజియోథెరపీ సేవలాంటిదే...

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వైద్య చికిత్స విధానంలో ఫిజియోథెరపీ అనేది ఒక గొప్ప సేవలాంటిదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం నాగేపల్లి (బేగంపేట ఎక్స్‌రోడ్) లో బాణాల అరుణ్ ఏర్పాటు చేసిన అంజనీ ఫిజియోథెరపీ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందించే సేవలను అడిగి తెలుసుకుని నిర్వాహకుడిని అభినందించారు. వివిధ రోగాలను నయం చేయడానికి వైద్యుడి సేవలు ఎలా పొందుతామో అదే రీతిలో పక్షపాతం, ప్రమాదాల్లో అంగవైకల్యం పొందిన వారికి ఫిజియోథెరపీ సేవలు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. అంగవైకల్యం ఉన్నవారికి నిత్యం తమ వంతుగా వైద్య చికిత్స సేవలు అందించి వారిని సాదారణ వ్యక్తిలా మార్చడంతో ఫిజియోథెరపిస్ట్ ఎంతగానో కృషి చేస్తారని కొనియాడారు. ఈయన వెంట మాజీ పీఏసీసీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి ఉన్నారు.

## జీబీవీలో పోక్సో చట్టంపై అవగాహన

**- ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**సూర్య, వేములవాడ:**



ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో శనివారంపోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల మధ్య తేడాల గురించి వివరించి, వారికి అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవడం ఎలా అన్న అంశాలపై సున్నితంగా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో అనుసంధానాన్ని మరింత బలపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్ పాల్గొని, విద్యార్థులు స్ఫూర్తి దాయకంగా మారేలా ప్రేరణాత్మక సందేశం అందించారు.

## తెలంగాణ బంద్ విజయవంతం

**సూర్య, కోనరావుపేట**


బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన రాష్ట్ర బంద్ కోనరావుపేట మండల వ్యాప్తంగా బంద్ విజయవంతం అయ్యింది. మండల కేంద్రంలోని ప్రైవేట్ , ప్రభుత్వ పాఠశాలలు, దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు బిఆర్ఎస్,కాంగ్రెస్ శ్రేణులు బంద్ చేయించి బంద్ ను పాటించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ కార్యక్రమం సంపూర్ణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా,మాల్యల దేవయ్య,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య,మాజీ సర్పంచ్ మంతెన సంతోష్,బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాకాల శ్రీకాంత్ గౌడ్, మండల బీసీ సంఘం నాయకులు వినయ్ గౌడ్, ఎల్లయ్య,, వేల్పుల మహిపాల్, సత్తయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు

**- ఫలించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి**

**- పేద విద్యార్థులకు తప్పనున్న దూరభారం**

**సూర్య, గంగాధర**



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Higher Education Department - Sanction of new Government Degree College at Gangadhara Mandal, Choppandi Constituency, Karimnagar District - Accorded - Orders - Issued.

HIGHER EDUCATION (CE) DEPARTMENT

G.O.Ms.No. 39 Dated: 18-10-2025

Read:-

From the CCE, Hyd Lr No.CCE-GDCS/NGDC/11/2024-NGDC Dt:12.07.2024 & 13.8.2025

*****

ORDER:

In the circumstances reported by the Commissioner of Collegiate Education, Hyderabad in the reference read above, and Government after careful examination of the matter hereby sanction new Government Degree College at Gangadhara Mandal, Choppandi constituency, Karimnagar District.

2. The Commissioner of Collegiate Education, Hyderabad, shall take further necessary action, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr. YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Collegiate Education, Hyderabad.
The Pay & Accounts Officer, Telangana, Hyderabad.
The Director of Treasuries and Accounts, Telangana, Hyderabad.
The Accountant General, Telangana State, Hyderabad.
Copy to:
The P.S to Secretary to Hon'ble Chief Minister.
The P.S to Principal Secretary to Govt., Finance Department.
The P.S to Secretary to Government (Education).
The Finance (EBS.IV) Department.
Sf/Sc.

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చొప్పదండి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, నిరుద్యోగ యువత కోసం అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్, ఇప్పుడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీసుకురావడం పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి మరువలేనిద కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్ అన్నారు. పట్టభద్రుడు కనుకనే విద్యార్థుల బాగోగులను దృష్టిలో ఉంచుకొని ఇవన్నీ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## కంపెనీకి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలి

**- ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలని ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్ అన్నారు. ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఈ నెల మొదటి పక్షంలో ఈ నెల 01వ తేదీ నుంచి ఈ నెల 16వ తేదీ వరకు 9.25 లక్షల క్యూ.సిఎం ఉత్పత్తి లక్ష్యానికి గాను 8.88 లక్షల క్యూ.సిఎం ల ఓబి (96 శాతం) ఉత్పత్తి సాధించిన సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆపరేటర్లకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ లోనే అతిపెద్ద ప్రాజెక్టు మన ఓసీపీ-3 ప్రాజెక్ట్ అని, సింగరేణి వ్యాప్తంగా ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఉత్పత్తి, ఉత్పాదకత పై మంచి అభిప్రాయం ఉందని, దాన్ని కాపాడుతున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా మన గనికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో మీరందరూ కలిసి కట్టుగా కృషి చేసి ఓసిపి-3 ప్రాజెక్ట్ ని సింగరేణి లోనే ముందు వరసలో నిలపాలని కోరారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన షావల్ ఆపరేటర్లు జడల కమలాకర్, కామ వెంకటేశ్వర్లు, చిక్కుడు శ్రీనివాస్, డంపర్ ఆపరేటర్లు ముకరం ఖాన్, దగ్గు చంద్రయ్య లకు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ భరత్ కుమార్, అధికారులు కొండి శంకరయ్య, భాస్కర్ రెడ్డి, దుర్గం శంకర్, పాల నరేష్, శంకర్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బీసీ బందు విజయవంతం

- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి.
- బీసీ బంద్ ఇచ్చిన పిలుపుమేరకు బీసీ రాష్ట్ర బంద్.

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రం లోని నీ అంబేద్కర్ చౌరస్తాలో బీసీ రాష్ట్ర బంద్ ను విజయవంతంగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పొందే హక్కు ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.కేంద్రంలో బిజెపి 9వ షెడ్యూల్లో చేర్చకుండా నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీవోల పేరుతో బీసీలను వంచించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వెలుగు, ఎంపీడీవో , తహసిల్దార్ కార్యాలయాలు, దుకాణ సముదాయాలను బంద్ చేయించారు. బందుకు సహకరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు మామిడి అంజన్న, పెనుకుల తిరుపతి, బెజ్జంకి రాంబాబు ,తేరాల సత్తయ్య, గూడెం లక్ష్మి,కత్తుల రమేష్, బోయిన శ్రీనివాస్, నారాయణ, పెనుకుల తిరుపతి,తాళ్ళ నరేష్, సతీశ్,కృష్ణమాచారి, సదానందం, సర్వర్ పాషా, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, కోడముంజ శ్రీనివాస్, జేరుపోతుల రాజు, బోయినీ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన సత్య ప్రసన్నారెడ్డి

**సూర్య, రామడుగు**



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా ప్రతిష్టాత్మక అత్యుత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ ఉత్తమ ఫలితాలకు నాంది పలుకుతున్న ఖ్యాతి చెందిన “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డిని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా వెంకటరామ్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలోరెహమాన్ మాజీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ సిరిపురం నాగ ప్రసాద్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులలో పి.ఆర్.పి చలనం...

**- హక్కు కాపాడుకోవడానికి పోరాటం - ఉత్పత్తి తగ్గించడానికే ప్లే-డే లు, పి హెచ్ డిల బహిష్కరణ**

**- సూర్య కథనంతో అధికారులలో ప్రారంభమైన పోరాట పటిమ**

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి అధికారులలో పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) చెల్లింపుల జాప్యంపై చలనం ప్రారంభమైంది. ఈ నెల 17వ తేదీన "చేతి" మాయాజాలం...అటకెక్కిన అధికారుల పి.ఆర్.పి ఫైల్...?-దసరా పోయిందోచ్...దీపావళి వచ్చిందోచ్-అధికారులకు ఎదురుచూపులే... దిక్కు...? అనే సూర్య కథనంతో సింగరేణిలో అధికారులలో మార్పు వచ్చింది. పట్టుదలతో తమ హక్కును సాధించుకోవాలని నిర్ణయించుకున్నారు. శుక్రవారం ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో అధికారులు తాము ప్లే-డే లు, పి హెచ్ డిలు తాము చేయలేమని తేల్చి చెప్పి వినతిపత్రాలు అందచేశారు. దీంతో శనివారం ఏకంగా అన్ని ఏరియాలలోని గనులలో అధికారులకు పౌరుషం పొంగుకొచ్చింది. తాము ఏమి తక్కువ తినలేదని, మేము కూడా ప్లే-డే లు, పిహెచ్‌డి ల బహిష్కరిస్తామని వినతిపత్రాలను అందించారు. సింగరేణి వ్యాప్తంగా ఏకకాలంలో స్వతహాగా అధికారులు ఎవరికి వారే మనసులో నిర్ణయించుకొని మూకుమ్మడిగా వినతి పత్రాలు అందించడంతో ఉన్నతాధికారుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకల మారింది. అటు ప్రభుత్వాన్ని కచ్చితంగా అడుగలేకపోతున్నారు. ఇటు అధికారులను బుచ్చగించలేరు. ఈ సమయంలో గదిలో పిల్లిని వేసి కొడితే తిరుగుబాటు చేసిన విధంగా అధికారులు మరింత తిరుగుబాటు చేస్తారని ఆందోళనలో ఉన్నతాధికారులు ఉన్నారు. కార్మికవర్గానికి లాభాల బోనస్, దీపావళి బోనస్ చెల్లిస్తున్న యాజమాన్యం తమ పట్ల ఎందుకు ఇంత చులకన భాగంగా వ్యవహరిస్తున్నారని మనస్సులో మదనపడుతున్నారు. కక్క లేక మింగ లేక అధికారుల పరిస్థితి ఆగమ గోచరంగా మారింది. గట్టిగా నిలదీస్తే బదిలీలు చేస్తారా? ఛార్జ్ షీట్ ఇస్తారా ? అని భయాందోళనలో అధికారులు భయాందోళనకు గురవుతున్నారు. ఒకవేళ ప్లే డే లు, పి హెచ్ డి లు అధికారులు బహిష్కరిస్తే బొగ్గు ఉత్పత్తి పై ప్రభావం చూపే అవకాశం ఉంది.

**సూర్య ఎఫెక్ట్**



## సిరిసిల్లలో బిసి జేఏసీ బంద్ విజయవంతం

సూర్య సిరిసిల్ల టౌన్



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ బందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో బందు సంపూర్ణమైనది. అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల మద్దతుతో జిల్లా బందు విజయవంతమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన రక్షణగా తలపెట్టిన రాజన్న సిరిసిల్ల బంద్ విజయవంతమైంది.అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వేరు వేరుగా బందును విజయవంతం చేసేందుకు కృషి చేశారు.నేటి తెల్లవారు జామున నాలుగు గంటల నుండి ఆర్టీసీ డిపో ఎదుట బస్సులు రాకుండా అడ్డుకున్నారు. డిపో గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు పట్టణంలో తిరుగుతూ వ్యాపార వాణిజ్య దుకాణాల్ని మూసివేయించారు.విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నాయి.వైద్య సేవలు మినహా అందరూ బందులో పాల్గొని బీసీ ఉద్యమానికి బాసటగా నిలిచారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణంలో బందు విజయవంతమైంది ఇట్టి బందుకు పట్టణ కాంగ్రెస్ పార్టీ,బీసీ సంఘాలు, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్,పట్టణ పద్మశాలి సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. సిరిసిల్ల పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.గాంధీచౌక్ మీదుగా ప్రారంభమైన బైక్ ర్యాలీ అంబేద్కర్ తెలంగాణ తల్లి మీదుగా నూతన చౌరస్తా వరకు సాగింది.కేంద్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని బీసీ బిల్లును ఆమోదింప చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపిందని కేంద్రానికి వెళ్లేసరికి వైఖరిని స్పష్టం చేయడం లేదని ఆరోపించారు.42 శాతం బీసీ బిల్లు అమలు చేయడం వల్ల విద్యా ఉద్యోగ రాజకీయాల్లో అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి 42% బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు వీరగొని మల్లేశ్వరం యాదవ్,గోనే ఎల్లప్ప,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య, ఆకులూరి బాలరాజు, ఆడెపు చంద్రకళ,కల్లూరు చందన,నీలి రవీందర్, సూర దేవరాజ్,అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, కంసాల మల్లేశం,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము,మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు బోప్ప దేవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## గనులపై బిసి రిజర్వేషన్‌లు అమలు చేయాలనీ వినతి పత్రాలు

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1, ఓసీపీ-2, అడ్రియాల, సిహెచ్ పి, తదితర గనులపై బిసి రిజర్వేషన్ లు అమలు చేయాలనీ సింగరేణి బిసి, ఒబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా సెక్రటరీ నాగేల్లి సాంబయ్యతో పాటు వివిధ యూనియన్ నాయకులు గనులపై ఓసీపీ-1 మేనేజర్ పాపయ్య, ఓసీపీ-2 ఇంచార్జి మేనేజర్ ఆవుల సంపత్, అడ్రియాల మేనేజర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబీరుద్దీన్, సిహెచ్ పి ఇంజనీర్ సురేష్, ఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ ఇంచార్జి శ్రీనివాస్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, ఉద్యోగులు గిటుకు శ్రీనివాస్, అల్లం తిరుపతి, దేవ శ్రీనివాస్, వివి గౌడ్, ఉయ్యాల కుమార్, జగదీష్ మల్లేష్, బుద్ధె ఉదయ్, రామచంద్రరావు, చుక్కల కుమార్, వెంకటరాజం, వేగోళం మల్లయ్య, తాటి వెంకటయ్య, కన్నా కిషన్ కుమార్ గౌడ్, సంపూర్ణం, పొన్నం సదయ్య, కారుపాకల సుధాకర్, అగ్గి నాగరాజు, చిప్ప సదానందం, వెంకటేశ్వర్లు, బర్ల సుధాకర్, గోపాల్, శ్రీనివాస్, పూసాల శేఖర్, రవి, గట్టు శ్రీనివాస్, సత్య, కే ఎన్ చారి, మడ్డీ రాజ్ కుమార్, కే. రామచందర్, చిప్ప సదానందం, భోగ రామస్వామి, దుక్కి తిరుపతి, పూర్ణాకర్, నల్లాల శ్రీనివాస్, జి.చంద్రశేఖర్, ఏ.శ్రీనివాస్, గుమ్మడి తిరుపతి, ఎన్.రవీందర్, జనార్ధన్, పల్కపాటి రామయ్య, దాస్ శ్రీనివాస్, రాధాకృష్ణ, సురేష్, ప్రసాద్, రవీందర్, వెంకన్న, రమేష్, సత్తయ్య, మల్లేష్, శ్రీనివాస్, రఫీ, రజనీష్, సింగరేణి బీసీ & ఓబీసీ ఎంప్లాయ్ సంక్షేమ సంఘం ఆర్జీ-3 & ఏపిఏ ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ బత్తుల రమేష్, ఓసీపి-2 మేనేజర్ ఆవుల సంపత్, కుమార్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ మధుసూదన్, నాయకులు కన్న కిషన్ కుమార్ గౌడ్, ఉయ్యాల కుమార్, దేవ శ్రీనివాస్, కే ఎన్ చారి, మడ్డి రాజకుమార్, సంపూర్ణం, మర్రి ఓదెలు, కే.రామచందర్, సదానందం, సదన్, సురేష్, సుధాకర్, సత్తయ్య, పోషం, రాజేశం, రవి, అరుణ్, సంపత్, ఆకుల శ్రీను, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సత్య ప్రసన్నా రెడ్డి రెడ్డిని ఇంటర్వ్యూ చేసిన జిల్లా పరిశీలకులు శ్రీనివాస్

సూర్య రామడుగు



కరీంనగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామకానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి తో పాటు మరో 31 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో డిసిసి జిల్లా అధ్యక్షుల నియామకాలకు సంబంధించి ఏఐసీసీ ఇంచార్జ్ కర్ణాటక ఎమ్మెల్యే మన్నె శ్రీనివాస్ శనివారం సత్య ప్రసన్నారెడ్డితో ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించారు. పార్టీ కోసం ఎన్ని సంవత్సరాల నుండి పనిచేశారని ఈ ఇంటర్వ్యూలో జిల్లా ఇన్చార్జి పరిశీలకులు మన్నె శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు.

## బిజెపి ద్వంద్వ వైఖరిని విడనాడాలి...

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్**

సూర్య సిరిసిల్ల టౌన్



బీసీ సంఘాల జెఏసీ ఇచ్చిన తెలంగాణ బంధు పిలుపులో భాగంగా సిరిసిల్లలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ డిపో ముందు బస్సులు బయటకు రాకుండా ధర్నా చేపట్టారు.అనంతరం సిరిసిల్ల పట్టణంలో ప్రదర్శన చేశారు. బందును విజయవంతం చేసినటువంటి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు,వాణిజ్య వ్యాపార విద్య సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్రంలో మద్దతు,కేంద్రంలో అడ్డుకుంటూ ద్వంద వైఖరి అవలంబిస్తుందనీ, రాష్ట్రపతి వద్ద గవర్నర్ వద్ద బీసీ బిల్లులు ఆమోదింప చేయకుంటే తెలంగాణ రాష్ట్రంలో బీసీ ప్రజలు బిజెపికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం రమణ,జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, అన్నదాస్ గణేష్,సిపిఎం పార్టీ నాయకులు మిట్టపల్లి రాజమల్లు,రాపల్లి రమేష్,నక్క దేవదాస్, ఉడుత రవి,సిరిమల్ల సత్యం, ఎలివేటి శ్రీనివాస్, జిందం కమలాకర్,తన్నీరు లక్ష్మీరాజం,బెజ్జిగం సురేష్.బింగి సంపత్,స్వర్గం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో బిసి రిజర్వేషన్ బంద్ విజయవంతం

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలంలో బిసి రిజర్వేషన్‌లు బంద్ విజయవంతం అయింది. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ పలు పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల అధ్యక్షుడు ఇజ్జగిరి సాకేత్, మాజీ సర్పంచ్ గాజుల ప్రసాద్, కుమార్, అమ్ముల కృష్ణ కుమార్, ఇజ్జగిరి సాయి వరుణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సదానందం జాపతి శేఖర్, ఆసం తిరుపతి దాసరి సారయ్య, మాజీ ఎంపిటిసి చిందం మహేష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, గాజుల భూమయ్య, రామయ్యపల్లె మాజీ యూత్ అధ్యక్షుడు దేవునూరి రాజేష్, శ్రీధర్ వీణ, బిల్లా కృష్ణ, మొలుమూరి శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.అశోక్, సబ్ డివిజన్ నాయకులు రామగిరి మదనమ్మ, కాసిపేట రాజేశ్వరి, ఈ.లింగయ్య, జె.స్వామి, ఎస్.నాగరాజు, అక్క పాక లింగయ్య, జి.కొమరమ్మ, నరేష్, లక్ష్మణ్, సదయ్య, లక్ష్మి,రజిత, రజిత, పెదులు, తదితరులు పాల్గొన్నారు.

## గోశాల నిర్మాణానికి భూమి పూజ...

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

సూర్య కోరుట్ల టౌన్



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ గోమాతల కొరకు శనివారం ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహాచారి ప్రత్యేక పూజలు చేపట్టగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గో సంరక్షణ అనేది చాలా ముఖ్యమని గోవులను సంరక్షించడమే కాకుండా గోపూజ చేస్తే ముక్కోటి దేవతల పూజ చేసినట్లేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- మక్కల ధరల గురించి రైతులతో చర్చించిన కలెక్టర్**

సూర్య ఇబ్రహీంపట్నం



శనివారం ఇబ్రహీంపట్నం మండలంలో వ్యవసాయ మార్కెట్లోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పర్యవేక్షించినారు.మొక్కజొన్న రైతుల కొనుగోలు సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ధరల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులు తేమ శాతం 14 శాతం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పెల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సురక్షిత దీపావళికి 108 సర్వీస్ పిలుపు

**- ప్రమాదాల నివారణకు సూచనలు జారీ**

**సూర్య, వీణవంక**

దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పౌరులందరికీ 108-ఈఎంఎస్ (ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కాంతుల పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుతూనే, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని 108 సర్వీస్ కోరింది. 108 ఈఎంఎస్ స్టేట్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ బి. సుధాకర్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరాల అనుభవాల ఆధారంగా దీపావళి సమయంలో అత్యవసర కేసులు 5 శాతం నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 108 సర్వీస్ అంచనా వేసిందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, టపాసుల వల్ల కాలిన గాయాలు, శ్వాస సంబంధిత జబ్బులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుత సగటు కంటే రోజుకు 258 వరకు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని, మద్యం సేవించి వాహనాలు నడపడం వలనే రోజుకు 256 నుండి 300 పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయని అన్నారు.కాలిన గాయాలు, విషశాస్త్ర సంబంధిత కేసులు 120 నుంచి 150కి పైగా పెరగవచ్చని, పటాకులను సరైన విధంగా నిర్వహించకపోవడం వల్ల అలెర్జీ కేసుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీపావళి టపాసులు కాల్చుతున్నప్పుడు ఇంటికి బయట దూరంగా పేల్చాలని, ధ్వని అధికంగా వచ్చే టపాసులను కాల్చకపోవడం మంచిదని సూచించింది. టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నూలు దుస్తులను, కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించాలని, చిన్న పిల్లలు టపాసులు పేల్చే సమయంలో పెద్దలు పక్కనే ఉండాలని అన్నారు. కంటి



అద్దాలు మాస్క్ ధరించాలని, చేతులలో టపాసులు పేల్చకూడదని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకుండా చూసుకోవాలని, అతిథులు ఎవరైనా మద్యం సేవించి ఉంటే, వారు ఇంటికి వెళ్ళడానికి ఉబెర్, అలా లాంటి ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. విందుకు వెళ్లేవారు మద్యం స్రావిస్తే, అక్కడే బస చేయడానికి లేదా ఇంటికి వెళ్ళడానికి ముందే ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని 108 సర్వీస్ కోరింది. గతంలో ఈ విషయాన్ని పట్టించుకోని అనేక మందిని కోల్పోయామని గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా హాట్‌స్పాట్ ప్రాంతాల్లో అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఎప్పుడైనా (24 గంటలు) ఘటన స్థలానికి వీలైనంత త్వరగా చేరుకునేందుకు తమ బృందం సిద్ధంగా ఉందని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 108 కు కాల్ చేయాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కెడిసిసి బ్యాంకులో సౌభాగ్య పొదుపు పథకానికి అధిక వడ్డీ...

**- బ్యాంకు మేనేజర్ నితిన్ రావు - అధికారులు ఇంటింటా డిపాజిట్ క్యాంపెనింగ్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ది కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకులో సౌభాగ్య పొదుపు పథకానికి అధిక వడ్డీ వస్తుందని బ్యాంకు మేనేజర్ నితిన్ రావు అన్నారు.మండలంలోని గౌరెడ్డిపేట, అప్పన్నపేట, రాగినేడు గ్రామాలలో ది కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ (కెడిసిసి బ్యాంక్) అధికారులు ఇంటింటా డిపాజిట్ క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా బ్యాంక్ మేనేజర్ నితిన్ రావు మాట్లాడుతు కెడిసిసి బ్యాంక్ లో డిపాజిట్ చేస్తే ఇతర వాణిజ్య బ్యాంక్లు, ప్రైవేట్ బ్యాంక్లు మరియు ప్రభుత్వ రంగ బ్యాంక్లకు మించి అత్యధికంగా వడ్డీ వస్తుందని అలాగే కొత్తగా సౌభాగ్య ఫిక్సెడ్ డిపాజిట్ పథకం కింద మహిళలకు, వృద్ధులకు 333 రోజులకు 0.5% వడ్డీ వస్తుందని తెలిపారు. అలాగే జనరంజని డిపాజిట్ పథకం ద్వారా 365 రోజులకు గరిష్టంగా పౌరులకు 7.60% (ఎఫెక్టివ్ 7.82%). 60 సం.రాలు పైబడిన (సినియర్ సిటిజెన్స్) వారికి 8.10%(ఎఫెక్టిన్ 8.35%) చక్రవడ్డి వస్తుందని,బల్క్ డిపాజిట్ 20 లక్షలు ఆపైన డిపాజిట్ పై అధనంగా 0.25% వడ్డీ ఇస్తున్నామని తెలిపారు. అలాగే బంగారు ఆభరణాలపై బ్యాంక్ లోని అన్ని శాఖల ద్వారా ప్రతి గ్రాముకు 7000 రూపాయల చొప్పున గరిష్టమగా 25 లక్షల వరకు ఋణము పొందవచ్చని తెలిపారు. అలాగే కరెంట్ అకౌంట్ ఖాతాదారులకు నగదు డిపాజిట్లపై ఎటువంటి క్యాష్ హ్యాండ్లింగ్ చార్జెస్ ఉండమని, ఉచిత అకౌంట్ స్టేట్మెంట్ సదుపాయం కలదని తెలిపారు. బ్యాంక్ ఖాతాదారులకు PMJJBY, PMSBY INSURANCE, UPI, NEFT, RTGS, MOBILE BANKING, QR CODE BOXES తమ బ్యాంక్ యందు లాకర్ సదుపాయం కలదని తెలిపారు. బ్యాంక్ అన్ని శాఖల యందు వ్యాపార, వ్యవసాయ గృహ నిర్మాణ, గృహ కొనుగోలు మరియు విద్య ఋణాలు ఇస్తామని తెలిపారు. ది కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్లో మనం పొదుపు చేసే ప్రతి రూపాయి జిల్లాల్లోని వ్యవసాయ రంగానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి మదన్మోహన్, డి ఈ సాగర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండలంలో బంద్ ప్రశాంతం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలో శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. అఖిలపక్షం, బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. శనివారం ఉదయం నుంచి బీసీ సంఘాల జేఏసీ నాయకులు వివిధ రాజకీయ పక్షాల నాయకులు గ్రామాల్లో బంద్ లో పాల్గొని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దుకాణాలు, పెట్రోల్ బంక్‌లు, వాణిజ్య సముదాయాలు, ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. బీసీ జేఏసీ నాయకులు, అఖిలపక్ష నాయకులు రేణికుంట నుంచి అల్గునూరు వరకు భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అల్గునూరు చౌరస్తాలో బీసీ జేఏసీ, అఖిలపక్ష నాయకులు రాస్తారోకో.. నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకు కలిసికట్టుగా పోరాటం చేద్దామని నాయకులందరూ పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బంద్ ప్రభావం కనిపించింది. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి రమేష్ నాయకులు వుల్లెంగుల ఏకానందం, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, మాచర్ల అంజయ్య పొన్నం అనిల్ గౌడ్, అబ్దుల్ సమద్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**- మన్నెం పల్లెలో..**

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మన్నెంపల్లిలో పాఠశాలలను స్వచ్ఛందంగా మూసి వేశారు. బంద్ కార్యక్రమానికి మాలమానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకుడు మేడి అంజయ్య మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జేజేల సంపత్, మండల నాయకులు పొట్ట శ్రీనివాస్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సానగొండ సంపత్, బీసీ సెల్ అధ్యక్షుడు సుధగోని పరుశరాములు గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పార్నంది కిషోర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోదరి చరణ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి కొమరయ్య, కోయడ సమ్మయ్య, సిర్ర సమ్మయ్య, సుధగోని శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రాములు గౌడ్, బూడిద మహేందర్, పోతుగంటి రమేష్, పైడిపాల సంజయ్, సాన గొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరతిగతిన పూర్తి చేయాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్లు, పలు పనుల తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్నాఆ రోడ్లు,ఇప్పటికి ప్రారంభించని పనులు, సిఆర్ఆర్,ఎంఆర్ఆర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు.ఈ సమావేశంలో ఈఈలు సుదర్శన్ రెడ్డి,లక్ష్మణ్ రావు, డిఈలు పనవన కుమారి, సత్యనారాయణవిష్ణు వర్ధన్, ఏఈలు తదితరులు ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న దత్తగిరి మహారాజ్

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ పార్వతి రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి శనివారం సంగారెడ్డి జిల్లాకు బర్దిపూర్‌కు చెందిన శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్ విచ్చేశారు. దత్తగిరి మహారాజ్ఆలయానికి రాగానే,ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దత్తగిరి మహారాజ్  స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో మహారాజ్‌కి స్వామి వారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు.వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి జి అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, ఆలయ అర్చకులు, వేద పండితులు ఉద్యోగులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి

**- ఎస్సై దీకొండ రమేష్**

**సూర్య ఓదెల**

ఓదెలలోని KGBV స్కూల్ విద్యార్థినీలకు అవగాహన సదస్సు కార్యక్రమంను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి  పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్బంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు.విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉండాలి. భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి వారు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైన డ్రైవింగ్ చేయరాదు హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి. మత్తు పదార్థాలకు గుట్కాలు, మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలి, అమ్మాయిల, మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలని, అసభ్యంగా ప్రవర్తించకూడదు. ఈవ్ టీజింగ్ రాగింగ్ వంటి వాటి జోలికి  వెళ్లకూడదని సూచించారు.

## సింగరేణిలో ఐ.ఈ.డీ డీజీఎం ల బదిలీలో మార్పు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు ఐ.ఈ.డీ డీజీఎం లను యజమాన్యం శనివారం బదిలీలలో మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 23వ తేదీన బదిలీలు చేయడం జరిగింది. అనివార్య కారణాల వల్ల ఆర్జీ-2 డీజీఎం బి.టి.మురళి కృష్ణను ఎస్.టీ.పీ.పీ పవర్ ప్లాంట్ కు బదిలీ నిలిపివేసి ఆర్జీ-3 కి బదిలీ చేశారు. ఇక్కడికి బదిలీ పై ఉత్తర్వులు జారీ చేసిన ఎస్.టీ.పీ.పీ పవర్ ప్లాంట్ లో పని చేస్తున్న డీజీఎం ఎం.ప్రభాకర్ రావు ను ఆర్జీ-3 డివిజన్ కు బదిలీ రద్దు చేసి ఎల్లందు కి బదిలీ చేశారు. ఆర్జీ-3 డీజీఎం కాలేపు చంద్రశేఖర్ ను ఆర్జీ-2 డివిజన్ కు యధావిధిగా బదిలీ చేశారు. ఎస్.టీ.పీ.పీ పవర్ ప్లాంట్ కు ఏ అధికారి ని కూడా కేటాయించలేదు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లపట్టణంలోని సుందరయ్య నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.వ్యాధి నిరోధక టీకా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ,వైద్య అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారంగా ఇవ్వాలని,తల్లిదండ్రు లు విధిగా పిల్లలకు టీకాలు ఇప్పించాలని కోరారు. అనంతరం ఆరోగ్య కేంద్ర సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు.సిబ్బందికి నిబంధనలతో సమయ పాలన సమయపాలన పాటించాలని సూచించారు.



# బీసీ ద్రోహి కాంగ్రెస్ పార్టీ

**- భట్టి వ్యాఖ్యలు అర్థరహితం - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**సూర్య జగిత్యాల**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండ అడ్డుకుంటుందని బిజెపికి వ్యతిరేకంగా చేస్తున్న బందని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 2023 లో ఎన్నికల ముందు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చట్టంతో చెలగాటమాడి బీసీలకు తీరని మోసం చేసిందని బీసీల ద్రోహిగా కాంగ్రెస్ పార్టీ మిగిలిపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై ప్రేమ లేదని అందుకే 56% ఉన్న బీసీలకు రెండు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చారని అన్నారు. కానీ 2023 ఎన్నికల్లో బీజేపీగెలిస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ అన్న విషయం మంత్రి భట్టి గుర్తుంచుకోవాలని అన్నారు. జీవో



నెంబర్ 9పై ఉత్తర్వులు వచ్చిన రోజే తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకొని తెలంగాణ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి ఇప్పుడు ఊసురు మనిపించారని ఎద్దేవా చేశారు. బీసీలకు పరిపాలన చేతకాదని వారికి నాయకత్వ లక్షణాలు లేవని పాలించడానికి రెడ్లు, వెలమలు మాత్రమే అర్హులని వందల ఏళ్లుగా రెడ్ల ఏలుబడిలోనే బీసీలు ఉన్నారని గతంలో బీసీలను అవమాన పరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు 42 శాతం అంటూ మరోసారి మోసం చేసి అవమానించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన బిసి బిల్లు లోపభూయిష్టంగా ఉందని అందులో ముస్లింకు 10శాతం కలపడం దారుణమని మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టబద్ధం కాదని హైకోర్టు సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారంటీల అమలు విషయంలో విఫలం అయినందున ఎన్నికలకు వెళితే ఓటమి చెందుతామనే భయంతో కొర్రీలు పెడుతున్నారని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే జీవో నెంబర్ 9 పైన హైకోర్టుకు వెళ్ళింది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అని దీనికి బిజెపిని నిందించడం సూర్యుడుపై ఉమ్మి వేయడం లాంటిదేనని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, నాయకులు గంగుల కొమురెల్లి చింతకింది అనసూయ, తోడేటి గట్టయ్య, కడారి జనార్దన్, తిరుమణి రమణారెడ్డి, మంద భీమయ్య, చింతకింది కిషోర్, మార్కొండ రాజిరెడ్డి, రాజశేఖర్, రాజన్న, రంగు సాగర్, పెద్ది భీరయ్య తిరుమణి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం హర్షణీయం

**- బీసీ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దండు వినోద్**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శనివారం తలపెట్టిన బీసీ బంద్ విజయవంతం అవ్వడం పట్ల జాతీయ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దండు వినోద్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడమే లక్ష్యంగా శనివారం బీసీ సంఘాల జేఏసీ నాయకులు ఆర్. కృష్ణయ్య, గవ్వల భరత్ కుమార్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బీసీ బంద్ విజయవంతమైందన్నారు. బంద్ విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా బంద్ కు సంపూర్ణ సహకారం



అందించిన వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు, బార్ అసోసియేషన్, ఇతర కుల సంఘాలు, వ్యాపార సంఘాల ప్రతినిధులకు, అఖిల పక్షం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లోను అందరి సహకారం ఇలానే కొనసాగాలని, బిసిల రాజకీయ, సామాజిక హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిర్వహించిన బంద్ విజయవంతమవ్వడాన్ని చూస్తుంటే మరో రెండు, మూడేళ్లలోనే బీసీ హక్కుల సాధన సాధ్యపడుతుందనే నమ్మకం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను గమనిస్తే బీసీలపై అన్ని రాజకీయ పార్టీల వైఖరి ఒకేలా ఉందని విషయం స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు. పార్లమెంట్లో బీజేపీ బిల్లు పెట్టనప్పుడు మిగతా ఏ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులైన పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టే అవకాశం ఉందనీ, అయినప్పటికీ ఎవరు ముందుకు రావడం లేదని ఈ పరిణామమే తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలోని బీసీలు అందరూ రాజకీయ పార్టీల విధానాలను గమనిస్తున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లతోనే తగిన గుణపాఠం కచ్చితంగా చెబుతారని అన్నారు.

# వైభవోపేతంగా విఘ్నేశ్వర భక్తాంజనేయ దేవాలయ పునరుద్ధరణ

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని ఐబి కాలనీలో గల విఘ్నేశ్వర భక్తాంజనేయ దేవాలయ పునరుద్ధరణ మహోత్సవ కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. చివరి రోజైన శనివారం నాడు ఆంజనేయ మూలమంత్ర హోమం, మన్యు సూక్త సంపుటి, సుందరకాండ పారాయణం వంటి కార్యక్రమాలను ఆలయ అర్చకులు జయ-భాస్కర శర్మ, వేద పండితులు శ్రీరాంభట్ల శివశర్మ, భార్గవ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ దాతలు, కార్యక్రమ ప్రధాన నిర్వాహకులు అంబటి సరోజిని-మల్లికార్జునరావు, వారి కుమారుడు అంబటి సంతోష్ రావు-అర్చన ఆధ్వర్యంలో విశేష భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికతతో మూడు



రోజుల పాటు పూజా కార్యక్రమాలు కొనసాగాయి. 26 సంవత్సరాల చరిత్ర గల శక్తివంతమైన ఆంజనేయ స్వామి ఆలయాన్ని అర్చన-సంతోష్ రావు అంబటి దంపతులు వారి తల్లి దండ్రుల పేరున నూతన రూపంలో పునరుద్ధరించడం పట్ల భక్తులు మనస్ఫూర్తిగా ఆ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. చివరి రోజు జరిగిన పూజా కార్యక్రమాల్లో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్, సింగరేణి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్, ఏసీపీలు మడత రమేష్, సిహెచ్.శ్రీనివాస్, సీఐలు ఏ.ఇంద్రసేనరెడ్డి, రాజేశ్వర్ రావు, బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పోచం, సోమరపు లావణ్యఅరుణ్, బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి లత, పీచర శ్రీనివాస్, డాక్టర్ జగన్ మోహన్ రావు తదితరులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

# ఘనంగా బండారి స్వేచ్ఛ జన్మదిన వేడుకలు

**- పిల్లల సంతోషం కోసమే జన్మదిన వేడుకలు.**
**- దేశభక్తి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యం.**
**- ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న చిన్నారి బండారి స్వేచ్ఛ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్వేచ్ఛ పుట్టినరోజును పురస్కరించుకొని తన తండ్రితో కలిసి పాఠశాలకు వచ్చింది. అందంగా ముస్తాబై పాఠశాలకు వచ్చిన చిన్నారి బండారి స్వేచ్ఛ సహచరుల మధ్య తన జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆమె చక్కగా చదువుతూ ఆయురారోగ్యాలతో, సుఖ సం తోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, ఉన్నత స్థానంలో నిలవాలని ఉపా ధ్యాయులు ఆశీర్వచనాలు పలికారు. ఆమెకు స్వీట్లు తినిపించి, దీవించి, ఆశీర్వదించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాల పిల్లలు, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పిల్లల సంతోషం కోసం పాఠశాలలో వారి జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల పిల్లలకు చదువుతోపాటు చక్కటి క్రమశిక్షణ, నైతిక విలువల నేర్పిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా పిల్లల్లో దేశభక్తితో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, పిల్లలు, పలు వురు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో బిసి బంద్ ప్రశాంతం

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న అఖిల పక్ష నేతలు**

**సూర్య- సుల్తానాబాద్**



బీసీలకు రాజ్యాధికారం కావాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, అఖిల పక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ సుల్తానాబాద్ లో విజయవంతమైంది. 56% ఉన్న బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, బహుజన సమాజ్ పార్టీ లతోపాటు అన్ని కుల సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. అఖిలపక్షం నేతలు వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు సినిమా హాల్ పాఠశాలలను మూయించి వేశారు. పట్టణంలో ర్యాలీగా తిరిగిన అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ, అత్యధికంగా ఉన్న బీసీలకు రాజ్యాధికారం రావాలని పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న ఉద్యమానికి బీసీ లందరూ మద్దతుగా నిలవాలని బీసీల ఐక్యతను సాధించేంతవరకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని రానున్న రోజుల్లో బీసీలు రాజ్యాధికారం చేపట్టే దిశగా అడుగులు వేయాలన్నారు. 42% అమలు చేసేంతవరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, నాయకులు గుర్రాల మల్లేశం, సాయిరి మహేందర్, చిలుక సతీష్, పాల రామారావు, బుర్ర శ్రీనివాస్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కూకట్ల నాగరాజు, పన్నాల రాములు, అమిరిశెట్టి తిరుపతి, దీకొండ భూమేష్ లతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు.

# నేత్రదానంతో ఇద్దరికీ వెలుగులు ప్రసాదించిన సీతారత్నం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

రామగిరి మండలం, 8వ కాలనీ అనారోగ్యంతో గాంధీ నగర్ MD2A క్వార్టర్‌లో నివసించే కాకి సీతారత్నం (77) శుక్రవారం కన్నుమూశారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ సందర్భంలో నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి గంధం సాంబశివ నాయుడు అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులు సానుకూలంగా స్పందించారు. మృతురాలి భర్త సత్యనారాయణ, కొడుకు రాంబాబు (O.C-3 ఆపరేటర్), కూతుర్లు వెంకటలక్ష్మి, సుజాత నేత్రదానానికి అంగీకారం తెలిపారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో, కాలనీ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు పర్యవేక్షణలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో AITUC నాయకులు గంధం సాంబశివ నాయుడు, TGBKS నాయకులు భేతి చంద్రయ్య, ఫోర్‌మన్ రాజ్‌కుమార్, కుటుంబ బంధువులు పాల్గొని నేత్రదాతకు ఘన నివాళులు అర్పించారు. విషాదంలో కూడా సమాజానికి ఆదర్శంగా నిలిచిన కాకి సీతారత్నం కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కాలనీ అధ్యక్షులు అనంతరాములు, లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, డాక్టర్ విజయకుమార్ తదితరులు అభినందించారు.



# అన్ని రాజకీయ పార్టీల మద్దతు బీసీ బంద్ విజయవంతం

**సూర్య పెగడపల్లి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల రాష్ట్ర బంద్ లో భాగంగా అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో మండల వ్యాప్తంగా బీసీ బంద్ విజయవంతం అయింది. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో శనివారం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడంతో మండల అన్ని పార్టీల నాయకులు ఉదయం నుండి దుకాణాలు, వ్యాపార సంస్థలు, పాఠశాలలు పెట్రోల్ బంకులు బందుకు సహకరించారు. బందులో భాగంగా బీసీ సంఘాలు,అన్ని





రాజకీయ పార్టీలు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బైకు ర్యాలీ,పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ రావడంతో బీసీలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశాయని, అదే సమయంలో రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలంతా రోడ్ల క్కాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హడావిడిగా బిల్లు ప్రవేశ పెట్టడం,దాన్ని గవర్నర్ ఆమోదంలో పెండింగ్ పెట్టడం, హైకోర్టు సుప్రీంకోర్టు స్టే విధించడంతో కొందరు బీసీల నోటికాడి ముద్ద లాగేసుకొని తెగ ఆనంద పడుతున్నారని మండి పడ్డారు. బీసీ రిజర్వేషన్ అమలయ్యే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్, దళిత పోరాట సమితి నాయకులు బుర్ర రాములు గౌడ్,ఓరుగల శ్రీనివాస్,కడారి తిరుపతి, పురుషోత్తం అనిల్ గౌడ్,పూసల తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, కుంచె రాజేందర్,చెట్ల కిషన్,నీరేటి రాజేందర్, దీకొండ మహేందర్, లైశెట్టి తిరుపతి, పల్లె మోహన్ రెడ్డి మర్రిపల్లి సత్యం గంగుల కొమురెల్లి,చింతకింది అనసూర్య,రమణారెడ్డి, జనార్ధన్, కిషోర్,గాజుల గంగాధర్,తిరుమని నరసింహారెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్,గంగాధర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్,తిరుపతి, లక్ష్మీనారాయణ, ఆనంద్, సత్తయ్య,లక్ష్మణ్, ఇరుగురాల భూమేశ్వర్, ప్రవీణ్,రాకేష్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసి బంద్ ఆందోళన ప్రదర్శనలు

**సూర్య జగిత్యాల అర్బన్**



బీసీ జేఏసీ బంద్ సందర్భంగా జగిత్యాల పట్టణం లో బీసీ సంఘాల నాయకులు స్థానిక సంస్థ ల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణములో బైక్ ర్యాలీ, ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీ బీసీ జెఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు నేటి బంద్ పునాది కావాలన్నారు. బీసీ జేఏ సీ నాయకులు, అన్ని రాజకీయ పార్టీల వారు, ఎం. ఆర్. పి. ఎస్, తదితర సంఘాల వారు పాల్గొని బంద్ ను విజయవంతం చేసినందుకు ఉద్యమ అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో బీసి జేఏసి నాయకులు హరి అశోక్ కుమార్, మానాల కిషన్, బ్రహ్మాండబేరి నరేష్, ఆడువాల లక్ష్మణ్,గంగాదర్,జీకూరి శ్రీహరి, గంగము జలజ తదితరులు పాల్గొన్నారు.

## డీపీఆర్వో నియామకం పట్ల టియుడబ్ల్యూజే హర్షం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గత కొంతకాలంగా జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండగా శనివారం జెడ్పి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ను నూతన డిపిఆర్ఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 రోజుల క్రితం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఐజేయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, సంపూర్ణ చారి, ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ, సీనియర్ రిపోర్టర్ మదన్మోహన్, రాజు తదితరుల తో ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కలిసి డిపిఆర్ఓ ను నియమించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పత్రికల ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదని, అదేవిధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు, ఇతర అధికారుల సమాచారం కూడా పాత్రికేయులకు సరైన సమయంలో చేరడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. స్పందించిన మంత్రి అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో కొత్త డి పి ఆర్ ఓ నియామకాన్ని చేపడుతామని ఇచ్చిన హామీ మేరకు ఈ నియామకం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## బిసి హక్కులను కాలరాస్తున్న బీజేపీ

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బిసిల హక్కులు హరించేలా కుట్రలు చేస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం జగిత్యాలలో విజయలక్ష్మి మాట్లాడుతూ జస్టిస్ ఫర్ బిసి బంద్ కార్యక్రమంలో భాగంగా బిసి బంద్ కు రాష్టంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతూ తెలిపిందన్నారు. బిసిలకు రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా బిసి ల హక్కులకై పోరాటం – హక్కుల సాధన కోసం డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. 56 శాతం ఉన్న బిసి కులాలకు రిజర్వేషన్ కల్పించాలనే సదుద్దేశ్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పనకు నిర్ణయించి, దాని అమలుకు కృషి చేసిందన్నారు. 42% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర నాయకత్వం, ప్రభుత్వ పెద్దలు వెళ్లి ధర్నా చేసి బిసి రిజర్వేషన్ ల ఆకాంక్షను కేంద్రానికి చాటి చెప్పారన్నారు. బిసి హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కేంద్రం పై పోరాటం చేస్తూనే రాష్ట్ర ప్రభుత్వం అండతో హక్కుల సాధన దిశగా ముందుకు వెళ్తుందని ఆమె స్పష్టం చేశారు. న్యాయ స్థానాల్లో కూడా చిక్కులు లేకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో ప్రభుత్వం చర్చలు జరిపి ఎన్నికలకు సిద్ధం అవడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి**

**సూర్య కోరుట్ల రూరల్**

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 49 వ జన్మదినాన్ని పురస్కరించుకుని . కోరుట్ల పట్టణంలోని సాయిబాబా



ఆలయంలో ఎమ్మెల్యే సంజయ్ పేరుతో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి అనంతరం ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు బ్రెడ్స్ ప్యాకెట్లు పంపిణీ చేసి పార్టీ మండల అధ్యక్షులు. దారిశెట్టి రాజేష్ నేతృత్వంలో . ఆయనతోపాటు కోరుట్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు వనతడుపుల అంజయ్య ముఖ్య కార్యకర్తలు గోపాల్, రాజ్ కుమార్, రాకేష్, అజయ్, ఆనంద్, అన్వర్, . వినోద్, బండి నరేష్ గౌడ్, అనంత స్వామి, కళ్యాణ్, అచ్చా చంద్రశేఖర్, భూమేష్, పేర్ల సత్యం, నాగేష్, తదితరులు పాల్గొన్నారు. వనతడుపుల అంజయ్య మాట్లాడుతూ వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని. ఆ ప్రభుత్వంలో అత్యున్నతమైన స్థానంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యే ఉంటారని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడేంతవరకు. యొక్క పోరాటాలు ఈ సమస్యల సాధనకై నిర్వహిస్తామని, ముఖ్యంగా బీసీల రిజర్వేషన్ పోయిన కాంగ్రెస్ ఆడిన రామాలను ప్రజలకు తెలియజేసే విషయంలో ముందు ఉంటామని అంజయ్య తెలిపారు.

## పెద్ద ఎత్తున కదిలిన బీసీ సంఘాల నాయకులు బీసీ బంద్ విజయవంతం

**సూర్య, గొల్లపల్లి**




జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల పిలుపు మేరకు జరిగిన కార్యక్రమానికి బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి బంద్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూబీసీలు సమాజంలో పెద్ద సంఖ్యలో ఉన్నా, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో తమ సంఖ్యకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ 42% కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇది సామాజిక న్యాయం కోసం, సమాన అవకాశాల కోసం కీలకమైన అడుగు అవుతుందనీ అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వలను కోరారు. బీసీ జనాభాకు అనుగుణంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తు, బీసీ వర్గాల ఐక్యతను చూపించడం మరియు తమ హక్కుల కోసం ఏంతటికయినా పోరాడతామన్నారు. బంద్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, బీసీల హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు సాగాలనే కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లును ఆమోదిద్దాం

**- ఆత్మగౌరవం పెంపొందిద్దాం**

**- జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల టౌన్.**



బీసీ రిజర్వేషన్ బిల్లులను రెండు చట్టసభల్లో ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపినా ఆమోదం తెలుపకపోవడంతో సుప్రీం,హైకోర్టులను ఆశ్రయించాల్సి వస్తుందని బీసీ బిల్లుకు ఆమోదిద్దాం..ఆత్మగౌరవం పెంపొందిద్దాం..అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మెట్‌పల్లి,కోరుట్ల పట్టణాలలో బీసీ సంఘాల జేఎసి పిలుపు మేరకు నిర్వహించిన బీసీ బంద్ ర్యాలీ లో కాంగ్రెస్ నాయకులతో కలిసి జువ్వాడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లో బిల్లులను రెండు చట్ట సభల్లో ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపినా ఆమోదం తెలుపకపోవడంతో సుప్రీం,హైకోర్టులను ఆశ్రయించ వలసి వస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రిజర్వేషన్లపై ప్రధాని నరేంద్ర మోడీ దగ్గర ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు ఇక్కడ “సై” అంటూనే ఢిల్లీకి వెళ్ళాక “నై” అంటున్నారని ధ్వజమెత్తారు. బీసీ బిడ్డల నోటి కాడికి వచ్చిన బుక్కను తీసివేయవద్దన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వకపోవడం దురదృష్టకర%శీ% అని వ్యాఖ్యానించారు. బిసి బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరిని వెల్లడించా లని జువ్వాడి నర్సింగరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక చైతన్యం తో మహిళల అభివృద్ధి

**- సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**

**సూర్య మెట్‌పల్లి:-**



ఆర్థిక చైతన్యం తోనే మహిళలు సామాజికంగా అభివృద్ధి చెందుతారని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెప్మా భవనంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఆర్థిక విషయాల మీద అవగాహనా పెంచుకోవాలని, ఇన్సూరెన్స్, ఇతర ప్రభుత్వ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తీసుకున్న రుణాల్ని నిజమైన వ్యాపారానికి వినియోగించుకున్నప్పుడే పేదరికం నుండి బయట పడతామని అన్నారు. అంతకుముందు న్యాయమూర్తులు వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం న్యాయమూర్తులకు మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమ లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ తోగిటి మోహన్,సీ ఐ.వి.అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఎజిపి అబ్దుల్ హాఫీజ్, మెప్మా టియంసి సోమిడి శివ కుమార్, మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్వో. మీర్జా అహ్మదుల్లా బేగ్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు వర్ధన్ రెడ్డి, జవాన్ లు ముజీబ్, నిజాం, బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మా ధ్యేయం..!

**- సాధించేవరకు పోరాటం ఆగదు - ఇది ఆరంభం మాత్రమే - ముందు ముందు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
**- కమాన్ పూర్ మండలం లో బంద్ విజయవంతం - స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న వ్యాపార, వాణిజ్య సంస్థలు**

సూర్య, సెంటినరీ కాలనీ



జనాభాలో నీవెంతో.. మా వాటా అంత ఉండాలనే సంకల్పంతో. హక్కుల సాధనకై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ ఆచరణలో అమలయ్యే వరకు ఈ పోరాటం ఆగదని.. బీసీ రిజర్వేషన్ల సాధన మాధ్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ అన్నారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ తో... బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ.. శనివారం కమాన్ పూర్ మండలం లో ఈ బంద్ కార్యక్రమం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ మండల పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో.. పెద్దపల్లి – మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ అడ్డరోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ధర్నా- రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జై బీసీ.. జై జై బీసీ.. జనాభా లో మేమెంతో.. మా వాటా అంతే.. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించేది లేదంటూ పెద్ద ఎత్తున నినాదాలు హోరెత్తించారు. అలాగే మండల కేంద్రం కమాన్ పూర్ తో పాటు మండలంలోని జూలపల్లి, గుండారం, సిద్ధిపల్లెలతో పాటు వివిధ గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఎంతైనా ఉందన్నారు. బీసీలను రాజకీయపరంగా ఓటు బ్యాంకుగా మలుచుకోవడం కోసమే అధికారంలోకి రావడం కోసమే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామంటూ హామీ ఇచ్చి.. అమలు చేస్తున్నట్లు కపటనాటకలాడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలిని బీసీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల వేళ 420 హామీలను ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న దాటవేత ధోరణితో కాలం గడుపుతు ఒదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని.. తెలంగాణ ఉద్యమ తరహాలో రానున్న కాలంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు అడ్డు తగిలేవారు ఎంతటి వారైనా సహించేది లేదని ఇకనైనా వారు తమ పద్ధతిని మార్చుకోవాలని లేని యెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బిజెపి మండల అధ్యక్షులు సతీష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, సిద్ది పల్లె మాజీ ఉప సర్పంచ్ జాబు సతీష్, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, పల్లె నారాయణ యాదవ్, పెండ్లి నారాయణ, సుధాకర్, కొయ్యడ రవి, బోయిని బాలకృష్ణ, ఎలబోయిన రామ్మూర్తి, నడిగట్టు సంపత్, పొట్ల సతీష్, కమ్మ గోని భాస్కర్, మానుక ఓదెలు, మిట్ట సందీప్, బిజెపి నాయకులు బర్ల సదయ్య, కొమ్ము శ్రీనివాస్, మోరే ప్రశాంత్, పెద్దపల్లి శ్యాంసుందర్, శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బందు విజయవంతం

సూర్య- కథలాపూర్



మండల కేంద్రంలో శనివారం బిసి సంఘాల జె ఎ సి ఇచ్చిన పిలుపు మేరకు బందు విజయవంతం అయింది. బిసి సంఘాల నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు పలికి బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పి సి సి కార్యవర్గ సభ్యుడు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు , బిసి సంఘాల జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, బిజెపి నేతలు రాష్ట్రంలో మద్దతు పలుకుతూ,కేంద్రంలో నోరుమెద పడం లేదని అన్నారు. బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అపన్న హస్తం ల ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పూంద్ర నారాయణ రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, వేలిచాల సత్య నారాయణ,పంబాల శంకర్, పులి హరి ప్రసాద్, దమ్మ తిరుపతి రెడ్డి,పంజాల సత్య నారాయణ,ప్రేమ్ కుమార్, బూపెల్లి సాయబు,మొయినుద్దీన్,పాల్గొన్నారు

## బీసీ జేపసి బంద్ ఆందోళన ప్రదర్శనలు

సూర్య జగిత్యాల అర్బన్

బీసీ జేఏసీ బంద్ సందర్భంగా జగిత్యాల పట్టణం లో బీసీ సంఘా ల నాయకులు స్థానిక సంస్థ ల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు.

## బీసీ బంద్‌కు అన్ని వర్గాల మద్దతు

**-బీసీలకు అన్యాయం కొనసాగితే తెలంగాణ ఉద్యమం ల బీసీ ఉద్యమం చెలరేగుతుంది**
**- బింగి మనోజ్ కుమార్**
**-బీసీలకు 42% రిజర్వేషన్ సాధించి తీరుతాం**
**- రాచకొండ చంద్రమోహన్**

సూర్య కొడిమ్యాల



రాజకీయ పార్టీలు బీసీలకు న్యాయం చేయడంలో విఫలమయ్యాయని, అందుకే బీసీలు రోడ్డెక్కారని బీసీ నాయకులు బింగి మనోజ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఎలా ఉవ్వెత్తున లేచిందో, బీసీలకు అన్యాయం కొనసాగితే అదే తరహా బీసీ ఉద్యమం చెలరేగుతుందని ఆయన హెచ్చరించారు. బీసీలకు 42% రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం ఆగదు అని ఈ క్రమంలో అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతాం అని శనివారం రోజు తలపెట్టిన బీసీ బంద్ లో రాచకొండ చంద్రమోహన్ అన్నారు.బంద్ లో అన్ని వర్గాలు పాల్గొన్నాయి వ్యాపార సంస్థలు, దుకాణాలు స్వచ్చందంగా మూసేసి బందులో పాల్గొని బీసీలకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున బీసీ నాయకులు ప్రజలు, పాల్గొన్నారు

## బీసీ బిల్లును ఆమోదిద్దాం

సూర్య కోరుట్ల టౌన్.

బీసీ రిజర్వేషన్ బిల్లులను రెండు చట్టసభల్లో ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపినా ఆమోదం తెలుపకపోవ దంతో సుప్రీం,హైకోర్టులను ఆశ్రయించాల్సి వస్తుందని బీసీ బిల్లుకు ఆమోదిద్దాం.

## హ్యాండ్ బాల్ కోర్టు ప్రారంభం

సూర్య - పెద్దపల్లి రూరల్



మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్నపేట లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 మరియు 17 ఇయర్స్ బాలబాలికల ఎంపిక పోటీలు మరియు పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్బాల్ కోర్టుని జిల్లా విద్యాధికారి మాధవి, జిల్లా క్రీడా అధికారి సురేష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జిల్లాలో మొదటిసారిగా హ్యాండ్ బాల్ పోల్స్ ఏర్పాటు చేసుకొని క్రీడలను నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు . హ్యాండ్ బాల్ పోల్స్ ను పాఠశాలకు వితరణ చేసిన అనిల్ కుమార్ ని అభినందించారు. ఈ అవకాశాలను ఉపయోగించుకొని జిల్లా హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాబోవు రోజులలో మంచి ప్రతిభ నైపుణ్యం మెరుగుపరచుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు అదేవిధంగా ఒకప్పుడు వర్షం పడితే చెరువును తలపించే పాఠశాల క్రీడా మైదానాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మంచిగా చదను చేసి ఉపయోగమునకు తెచ్చారని అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్ ను అభినందిస్తూ జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉన్న పాఠశాల కాబట్టి ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ క్రీడాకారులు తయారు చేయాలని కోరారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్లు దాసరి ప్రసాద్, మండల కన్వీనర్ శైలజ,శ్రీధర్, కుమార్, పుష్పలత, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## బంద్ లో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలు

**- ధర్మారంలో బంద్ సంపూర్ణం**

సూర్య ధర్మారం



తెలంగాణ రాష్ట్రంలో బీసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ బీసి సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నాడు ధర్మారం మండలం లో సంపూర్ణ బంద్ పాటించారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు,బీజేపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చారస్తాలో అన్ని పార్టీల బీసి నాయకులు కలిసి వ్యాపార దుకాణాలను. ప్రభుత్వ ప్రైవేటు పాతషాలలను హోటల్లను బందు చేయించారు. మూడు పార్టీల నాయకులు మండల కేంద్రంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్థలో మానవహారంగా ఏర్పడి నిరసన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండాలు వేశారు. అనంతరం ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ బిసి లకు 70 సంవత్సరాలుగా జనాభా ప్రాతిపదికన విద్య ఉద్యోగం రాజకీయాలలో సరైన రిజర్వేషన్లు లేక బీసీ లు వెనుకబడినమని అన్నారు. ఇప్పటికైనా మా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ బందోబస్తూ నిర్వహించారు.

## రాయికల్ మండలంలో బంద్ ప్రశాంతం

సూర్య, రాయికల్




బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం రాయికల్ పట్టణంలో స్వచ్ఛందంగా వ్యాపార,వాణిజ్య సంస్థలు,ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బందును పాటించారు.ఇట్టి బంధు కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,బీసి సంఘ నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘ అధ్యక్షులు సమల్ల సతీష్,ప్రధాన కార్యదర్శి ఇమ్మడి విజయ్ ,బీసీ బీసీ జేఏసీ నాయకులు అన్ని పార్టీ ల ప్రజా ప్రతినిధులు. మాజీ కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవకుడిగా.. అభివృద్ధికి వారధిగా...

## -ప్రజలు హర్షించేలా ప్రజా పాలన -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గ ప్రజలకు ప్రజా సేవకుడిగా.. అభివృద్ధికి వారధిగా ప్రజా పాలన అందించడం జరుగుతుందని స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. తన ప్రతి అడుగు, ఆలోచన అభివృద్ధి వైపే అనే విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. ఈ మేరకు శనివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ లలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖు స్థాపన చేశారు . జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ.197.5 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను శిలా ఫలకం ఆవిష్కరించి మాట్లాడారు. బొగ్గు గనుల కోసం సారవంతమైన భూములను త్యాగం చేసిన జనగామ ప్రాంతాన్ని సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తరువాత జనగామ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలిపారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన జనగామ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం శిధిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి తాను చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సుమారు పది కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధి కి మంజూరు చేసినప్పటికీ పురావస్తు శాఖ ద్వారా పనులు జరగవల్సి ఉన్నందున కొంత జాప్యం జరుగుతుందని తెలిపారు. ఆలయాన్ని చేరుకోవడానికి ఉన్న మూడు మార్గాలను వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని అన్నారు. గుళ్ళ జనగామగా పేరున్న గ్రామానికి మునుపటి ఖ్యాతి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలు హర్షించే విధంగా ప్రజాపాలన కొనసాగించడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. అనంతరం ఇందిరా నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ.193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలో మురికివాడగా పేరున్న ఇందిరా నగర్ లో తాము చేపట్టిన అభివృద్ధి పనులతో సకల వసతులు సమకూరి అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం మాతంగి కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో భవానీ నగర్, విజయ్ నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ.181.75 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపం కింద చీకటిగా ఉన్న మాతంగి కాలనీ , ఖాజిపల్లి ప్రాంతాలకు కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరిగే ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. రెండేళ్ల కాలంలో ఈ డివిజన్ లో నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. డివిజన్ ప్రజల అభ్యర్థన మేరకు మరో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. మరో వారం రోజుల్లో ఈ డివిజన్ లో పాద యాత్ర చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్య తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యత తో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు కూడా నగర పాలక సంస్థకు సహకరించి ఇంటిని ఏ విధంగానైతే శుభ్రంగా ఉంచుకుంటాము అదేవిధంగా పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఎస్ఈ గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామన్, శివానంద్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ధాతు శ్రీనివాస్, ఎండి.ముస్తాఫా, బాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంక్‌లో కొత్త డిపాజిట్ స్కీమ్ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోనరావుపేట**



కేడీసీసీ బ్యాంక్‌లో కొత్త డిపాజిట్ స్కీమ్ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ కోనరావుపేట బ్రాంచ్ మేనేజర్ కె దేవరాజు అన్నారు.శనివారం కోనరావుపేటమండలం ధర్మారం లో కేడీసీసీ బ్యాంక్ కొత్త డిపాజిట్ స్కీమ్ లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ...ఇతర బ్యాంకుల కంటే కేడీసీసీ బ్యాంక్‌లో అత్యధిక వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.స్పెషల్ డిపాజిట్ స్కీమ్ కింద 333 రోజులకి 8.0 శాతం, సీనియర్ సిటిజన్లకు ,మహిళలకు 8.50 శాతం, అలాగే 725 రోజులకి 7.60 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.10 శాతం వడ్డీ ఇవ్వబడుతుందని వివరించారు. డిపాజిట్ చేసిన వారికి ?5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భద్రత కూడా ఉంటుందని తెలిపారు.అలాగే బ్యాంక్ లో సేవింగ్,కరెంట్ ఖాతా లు ఉన్నవారికి ఎలాంటి అదనపు చార్జీలు ఉండవన్నారు.అదనంగా, బ్యాంక్‌లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభించబడినట్లు తెలియజేశారు. వినియోగదారులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ దేవరాజు కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వెంగలి వెంకన్న,ప్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు,మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,ఎదురుగట్ల అంజయ్య,రైతులు,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో బంద్ ప్రశాంతం

**సూర్య, రాయికల్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం రాయికల్ పట్టణంలో స్వచ్ఛందంగా వ్యాపార,వాణిజ్య సంస్థలు,ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బందును పాటించారు.

# సింగరేణిలో జి-6 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాలి

**-ఈడి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో జి-6 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్ అన్నారు. కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ప్రాంతంలో ఆయన విస్తృతంగా పర్యటించి సందర్శించారు. ఈ సందర్శనలో ఆయనతో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, ఏజీఎం (సివిల్)రామకృష్ణ పాల్గొన్నారు. రుద్రంపూర్ ప్రాంతంలోని కొత్త కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సిహెచ్ పీ) నిర్మాణ పనుల పురోగతిని, సివిల్, యాంత్రిక విభాగాల సమన్వయాన్ని సమగ్రంగా పరిశీలించారు. కొత్త సిహెచ్ పి పూర్తి స్థాయిలో సిద్ధమవగానే, బొగ్గు రవాణా, నిర్వహణలో మరింత సామర్థ్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్-సిహెచ్పీ వ్యవస్థను కూడా పరిశీలించి, కిష్టారం ఓపెన్‌కాస్ట్, జేవీఆర్ ఓపెన్‌కాస్ట్, కెటిసీ వంటి గనుల నుండి రోడ్డు మార్గం ద్వారా వచ్చే వివిధ గ్రేడ్‌ల బొగ్గు నాణ్యతను సమీక్షించారు. వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత గల బొగ్గు సరఫరా చేయడం సింగరేణి సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తదుపరి ఆయన పివికే-5 అండర్‌గ్రౌండ్ మైన్‌ను సందర్శించి, అక్కడి ఉత్పత్తి పరిస్థితులను సమీక్షించారు. ముఖ్యంగా భారీ డిమాండ్‌లో ఉన్న జి-6 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించి, ఉత్పత్తిని పెంచే మార్గాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్ మాట్లాడుతూ " ప్రాజెక్ట్ సమయానికి పూర్తవడం, నాణ్యతా ప్రమాణాలు పాటించడం, ఉత్పత్తి స్థాయిని నిరంతరం మెరుగుపరచడం లక్ష్యంగా ఉండాలి, ఉద్యోగుల అంకితభావం, సమన్వయం వల్ల సంస్థ అభివృద్ధి నిరంతరం ముందుకు సాగుతుంది" అని అన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**-ఏఐటీయుసి తో జీఎం బండి వెంకటయ్య స్ట్రక్చర్ సమావేశం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. జీఎం బండి వెంకటయ్య,ఇతర అధికారులు, గుర్తింపు సంఘం ఏఐటీయుసి యూనియన్ ప్రతినిధులతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గుర్తింపు సంఘం ప్రతినిధులు కార్మికుల సమస్యలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య,ముఖ్య అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. గుర్తింపు సంఘం ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్వోటు జీఎం ఏం.రాముడు, ఏరియా అధికార ప్రతినిధి & డిజిఎం (పర్సనల్) అరవింద్ రావు, డిజిఎం(ఐఈడీ) మురళీ కృష్ణ, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, వకీల్ పల్లి గ్రూప్ ఏజెంట్ నెహ్రూ, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ఎజిఎం సుజన్ మెహర్, డిజిఎం (సివిల్) ధనుంజయ్, డిజిఎం (ఎఫ్ అండ్ ఏ)రామచంద్ర, డిజిఎం (ఈఅండ్ఏం)రామిరెడ్డి, యూనియన్ ప్రతినిధులు జిగురు రవీందర్, రాజారత్నం, శాంసన్, సాంబశివ, రవి కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

# ప్రజా పక్షపాతి జర్నలిస్టు జిలుకర రమేష్‌కు కాలు సర్జరీ

**- పలువురి పరామర్శ**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజల పక్షాన నిలిచి,తన వినూత్న పత్రికా రచన శైలితో సుపరిచితులైన కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లిగ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు జిలుకర రమేష్ కాలికి శనివారం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అత్యవసర సర్జరీ జరిగింది.వివరాల్లోకి వెళితే..జిలుకర రమేష్ ఇటీవల కాలికి బలమైన గాయానికి గురయ్యారు. గాయం కారణంగా కాలి పాదంలో వాపు,తీవ్రమైన నొప్పి మొదలయ్యాయి.రోజురోజుకు నొప్పి తీవ్రం కావడంతో ఆయన కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించారు.శుక్రవారం వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో కాలిలో రక్తం గడ్డకట్టిందని నిర్ధారణ అయ్యింది. వెంటనే ఆపరేషన్ అవసరమని వైద్యులు సూచించగా,శనివారం ఉదయం డాక్టర్ల బృందం రమేష్‌కు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించింది. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నట్లు సమాచారం.జిలుకర రమేష్ పత్రికా రంగంలో ఎన్నో ఏళ్లుగా నిస్వార్థంగా పనిచేస్తూ,ప్రజల సమస్యలపై అనేక సంచలనాత్మక వార్తలు,కథనాలను వెలుగులోకి తెచ్చారు. తన నిష్పాక్షికమైన విశ్లేషణలతో అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు,సామాజిక విశ్లేషకుల మన్ననలు పొందారు.సర్జరీ విషయం తెలుసుకున్న వెంటనే రమేష్ బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు,పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు మిత్రులు ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి,ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ,తమకు తోచిన సహాయ,సహకారాలు అందించారు.

# రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు సిరిసిల్లలో జరిగిన బందుకు తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా నేటి ఉదయం నుంచి పట్టణంలో బైకులపై తిరుగుతూ తెరిచి ఉంచిన దుకాణాలను దగ్గరుండి ఊహించారు.బస్సులను బయటకు రాకుండా అడ్డుకున్నారు.స్థానిక అంబేద్కర్,నేతన్న చౌరస్తాల వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.ఇచ్చిన హామీని నెరవేర్చలేక కేంద్రంపై నెట్టిందని అన్నారు.బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు 42 శాతం రిజర్వేషన్ పై దోబూచులాట ఆడుతున్నాయని ప్రజలు దీనిని గమనిస్తున్నారని అన్నారు.42% బీసీ రిజర్వేషన్ అమలుచేసి చిత్తశుద్ధిని కాంగ్రెస్ బిజెపి లు నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడూరు ప్రవీణ్,బోల్లి రామ్మోహన్, మ్యాన రవి,దారుణం లక్ష్మీనారాయణ,అడ్డగట్ల మురళి,ఎండి సత్తార్ తదితరులు పాల్గొన్నారు.